# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 234

సోమవారం | 16 జూన్ 2025 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ బహుళ పంచమి ఉ.1.26, ధనిష్ఠ రా.11.33 వర్జ్యం లేదు

రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.23 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.59 నుంచి 3.51 వరకు

## నేటి నుంచి జీ7
# శిఖరాగ్ర సదస్సు

● పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడీ ● ఇప్పటికే సైప్రస్లో కాలు మోపిన ప్రధాని ● ప్రపంచ సమస్యలపై చర్చించడానికి గొప్పవేదిక జీ7 అంటూ మోడీ ట్వీట్లు ● టెర్రరిజాన్ని ఎదుర్కోవడానికి విశ్వ వ్యాప్తంగా అవగాహన పెంచే యత్నం ● జీ7 సదస్సు అనంతరం కెనడాకు పయనం ● 18వ తేదిన క్రోయేషియా సందర్శన

మూడు దేశాల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్రమోదీ నేడు బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత సైప్రస్లో అడుగుపెట్టారు..అక్కడ జరిగే పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొననున్నారు. 16 వరకు మోడీ సైప్రస్ పర్యటనలో ఉంటారు అక్కడ పర్యటన ముగిసిన అనంతరం మంగళవారం నాడు కెనడాకు బయలుదేరి వెళ్తారు. 16-17 వరకు జీ-7 సమావేశంలో పాల్గొంటారు. కెనడాలో మంగళవారం జరగనున్న జీ7 (గ్రూప్ ఆఫ్ సెవెన్) దేశాల కూటమి శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొంటారు.



6 లో

## విమాన ప్రమాదానికి
# కేంద్రానిదే బాధ్యత

● అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిని సందర్శించిన ఖర్గే ● విశ్వస్ కుమార్ రమేష్‌ను కలిసిన కాంగ్రెస్ అధ్యక్షుడు ● బాధితులకు భారీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్

అహ్మదాబాద్లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి సరైన పరిహారం అందించాలన్నారు. ఖర్గే అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిని సందర్శించి గాయపడిన వారిని పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో వారికి సంతాపం తెలిపారు. గాయపడిన వైద్య విద్యార్థులను, ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి విశ్వస్కుమార్ రమేష్ను కలిశారు.

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు."ఈ విమాన ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. బాధితుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా పరిహారం ప్రకటించలేదు.



6 లో

## ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన
# హెలికాప్టర్



6 లో

● చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం ● ఘటనపై ఏఏఐబీ దర్యాప్తు ● హైలెవెల్ కమిటీ ఏర్పాటు- సర్వీసులు నిలిపివేత!

## రాజ్యాంగాన్ని
# సవరించాలి



● బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి ● బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి ● కేంద్రంలో ఖాళీగా ఉన్న 15 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

## తెలంగాణలో స్థానిక సంస్థల
# ఎన్నికలకు రంగం సిద్ధం

స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రాబోతుందని అన్నారు.



3 లో

● మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ● సోమవారం కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణపై చర్చ ● ఈ నెలాఖరులోపు ఎన్నికలకు నోటిఫికేషన్ ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## విదేశాలు వెళ్తారు, మణిపూర్ వెళ్లరెందుకు

● ప్రధాని విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ విమర్శలు ● మోడీకి 3'ఈ'లు ఉన్నాయ్, నాలుగో 'ఈ' లేదు ● కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శల ట్వీట్



6 లో

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు ప్రధానికి ఎనర్జీ(శక్తి), ఎగ్జైట్మెంట్(ఉత్సుకత), ఎంథూజియాజం(ఉత్సాహం) అనే '3ఈ'లు మాత్రమే ఉన్నాయని తెలిపింది. తల్లడిల్లుతున్న మణిపుర్కు వెళ్లేందుకు ఎంపథీ (సానుభూతి) అనే నాలుగో 'ఈ' లేదని . ఆదివారం సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల పర్యటనకు మోదీ వెళ్లిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పొగాకు కొనుగోలుకు
# సాయం చేయండి

● కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ ● హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలుకు రూ.150 కోట్లు సాయం చేయండి ● క్యాంప్ కార్యాలయంలో జరిగిన భేటీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కోరిన సీఎం చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలోని వివిధ వాణిజ్య పంటలు, ఆక్వా రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు-కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మధ్య జరిగిన భేటీలో కీలక చర్చ జరిగింది. ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు.. క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల విధింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గింపు వంటి అంశాలపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆయా అంశాలపై రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు.



## తెలంగాణ ఆర్టీసీలో తొలి
# మహిళా డ్రైవర్




● మహిళా సాధికారత దిశగా తెలంగాణ ఆర్టీసీ ● మంత్రి పొన్నం సహకారంతో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు డ్రైవర్‌గా సరిత ● మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మహిళా డ్రైవర్ ● ఆర్టీసీ డ్రైవింగ్ విభాగంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## ఎన్జీవో సంస్థలతో
# విద్యాశాఖ ఒప్పందం

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్జీవో సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్న రాష్ట్ర విద్యాశాఖ ● ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంఓయు కుదుర్చుకున్న రాష్ట్ర విద్యాశాఖ ● ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను అందించనున్న ప్రభుత్వం

రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకా లకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్న వివిధ సంస్థలు.



3 లో

## అంతా ఇంతే!




మళ్లీ ఆస్తులు సంపాదించుకొనే టైం వచ్చింది మవా

## 21న విశాఖలో 'యోగాంధ్ర' కార్యక్రమం



● ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోడీ ● సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రజలకు ఆహ్వానం ● యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపు ● కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు

వివరాలు-2లో

## గ్రామ గ్రామాన బీసీ జెండా

● మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరణ ● 37 నియోజకవర్గాలు,135 గ్రామంలో జెండాల ఆవిష్కరణ ● బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు శ్రీకారం ● ప్రజల నుండి అనూహ్య స్పందన ● ఉత్సాహంతో ముందుకు వెళ్తాం ● మన ఆలోచన సాధన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు

బీసీ ఉద్యమాన్ని జాగృతం చేసేందుకు గ్రామ గ్రామాన మన ఆలోచన సాధన సమితి (మాస్) బిసి ఉద్యమ జండాలను ఆవిష్కరిస్తున్నామని మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. మాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్న జెండా కార్యక్రమాలకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఇది శుభ పరిణామం అని అన్నారు.మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 37 నియోజకవర్గాలలోని, 135 గ్రామాలలో జెండా ఆవిష్కరణ వేడుకలు

వివరాలు-7లో




## ఏపీలో వైసీపీ శాంతి భద్రతలకు
# విఘాతం కలిగిస్తోంది

● రైతుల సమస్యల పట్ల వైసీపీకి చిత్తశుద్ధి లేదు ● పొదిలిలో వైసీపీ తన నేర ప్రవృత్తిని ప్రదర్శించడానికి ర్యాలీ చేసింది ● రాజ్యాంగ బద్ధమైన అసెంబ్లీకి జగన్ రారు ● మంత్రి పార్థ సారథి హెచ్చరిక

వైసీపీ నాయకులు బల ప్రయోగంపేరుతో, పరామర్శల పేరుతో, ర్యాలీల పేరుతో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి కొలుసు . పార్థసారథి హెచ్చరించారు. సాక్షి ఛానల్ లో మహిళా సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడినందుకు నిరసన తెలియజేయడానికి అక్కడికి వచ్చిన మహిళలు, పోలీసులపై వైసీపీ కార్యకర్తలు, నాయకులు చెప్పులు, రాళ్లు విసిరారని ఆయన చెప్పారు. ఇదంతా ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు.



2 లో

## నిడమానూరు-మహానాడు
# 4 వరసల ఫ్లైఓవర్



2 లో

● సంయుక్త డీపీఆర్‌కు ఎన్‌హెచ్, మెట్రో శ్రీకారం ● మొత్తంగా రూ.150 కోట్లు ఆదా

16వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు సంయుక్త డీపీఆర్ తయారుకానుంది. ఇప్పటికే జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) రూ.600 కోట్లతో 7 కిలోమీటర్ల మేర నిర్మించే నాలుగు వరసల సింగిల్ ఫ్లై ఓవర్‌కు, మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు 4.7 కిలోమీటర్ల మేర రూ.500 కోట్లతో నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు డీపీఆర్‌లను వేర్వేరుగా తయారు చేశాయి.



# 21న విశాఖలో 'యోగాంధ్ర' కార్యక్రమం

విశాఖలో ఈ నెల 21న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో 5 లక్షల మందితో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలువునిచ్చారు. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో స్పందించారు. ప్రపంచానికి భారత దేశం ప్రసాదించిన దివ్య వరం యోగ. ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షును పెంచే యోగ మన జీవన విధానం కావాలి. ఈ నెల 21న విశాఖపట్నంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గారు ముఖ్య అతిథిగా పాల్గొం టున్నారు. రండి మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి. యోగాను జీవితంలో భాగం చేసుకుందాం ఆరోగ్యంగా జీవిద్దాం అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో మన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు పాల్గొం టున్నారు. రికార్డు స్థాయిలో నిర్వహించే ఈ వేడుకను విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. యోగా వ్యాయామం మాత్రమే కాదు మన జీవన విధానం అని చాటిచెప్పండి అని నారా లోకేశ్ వివరించారు.

# పొగాకు కొనుగోలుకు సాయం చేయండి



● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భేటీ ● హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోలుకు రూ.150 కోట్లు సాయం చేయండి ● ఆక్వా ఎగుమతులపై సుంకాల భారం తగ్గించేలా అమెరికాతో చర్చించండి ● మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి ● పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయండి ● క్యాంప్ కార్యాలయంలో జరిగిన భేటీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కోరిన సీఎం చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని వివిధ వాణిజ్య పంటలు, ఆక్వా రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు–కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మధ్య జరిగిన భేటీలో కీలక చర్చ జరిగింది. ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు.. క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల విధింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గింపు వంటి అంశాలపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆయా అంశాలపై రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఈ ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం చంద్రబాబు ఈ అంశాల్లో కేంద్ర సహకారాన్ని కోరారు.

**హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు రూ.150 కోట్లు ఇవ్వండి:**
ప్రస్తుత సీజన్‌లో హెచ్డీ బర్లీ, వైట్ బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు ధరలు తగ్గిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. పొగాకు కొనుగోళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలను ప్రారంభించిందని తెలిపారు. దీంట్లో భాగంగా రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు సీఎం వెల్లడించారు.

ఈ మేరకు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 7 కొనుగోలు కేంద్రాలను ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసినట్టు వివరించారు. కొనుగోళ్ల కోసం రూ.150 కోట్లను టొబాకో బోర్డు ద్వారా వ్యయం చేసేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఏపీలో 1.31 లక్షల హెక్టార్లల్లో పొగాకు సాగు చేశారని గతేడాది కంటే ఈసారి సాగు విస్తీర్ణం పెరిగిందని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లో పొగాకుకు డిమాండ్ తగ్గడంతో ధరల విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్‌ను టొబాకో బోర్డు పరిధిలోకి తెచ్చేలా చట్టాన్ని సవరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

**క్రూడ్ పామాయిల్‌పై సుంకం తగ్గింపు గురించి పునరాలోచన చేయండి :** క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గించడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంతో పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని వివరించారు. క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం విషయంలో పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. సుంకం తగ్గింపుతో కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలను చేరుకోలేమన్న విషయాన్ని గమనించాలని చంద్రబాబు సూచించారు.

**ఆక్వా రైతులను ఆదుకోండి :** ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల వల్ల ఏపీలోని 8 లక్షల ఆక్వా రైతులు నష్టపోతున్నారని కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధించిన 27 శాతం సుంకాన్ని తగ్గించేలా ఆ దేశ అధికారులతో మాట్లాడాలని కోరారు. ఆక్వా రైతులపై ఈ టారిఫ్ భారం తగ్గించి సంక్షోభం నుంచి బయటపడేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. అమెరికా విధించిన సుంకాల వల్ల ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి దారులు సంక్షోభంలో పడ్డారని ముఖ్యమంత్రి వివరించారు.

**మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని తగ్గించండి:**
మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం చంద్రబాబు కోరారు. మామిడి తాండ్రపై 5 శాతం జీఎస్టీ విధిస్తున్నారని, అదే తరహాలో మ్యాంగో పల్ప్‌కు కూడా వర్తింపచేయాలని సూచించారు. జీఎస్టీ తగ్గిస్తే మామిడి రైతులకు, పల్ప్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్టు సీఎం చంద్రబాబు పీయూష్ గోయల్‌కు వివరించారు. సీఎం చంద్రబాబు చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోని పొగాకు, పామాయిల్, మామిడి రైతులకు మేలు కలిగేలా చర్యలు చేపడతామని అన్నారు. భేటీ అనంతరం కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు శాలువాతో సత్కరించి.. జ్ఞాపికను అందచేశారు.

# ఏపీలో వైసీపీ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోంది

● రైతుల సమస్యల పట్ల వైసీపీకి చిత్తశుద్ధి లేదు ● పొదిలిలో వైసీపీ తన నేర ప్రవృత్తిని ప్రదర్శించడానికి ర్యాలీ చేసింది ● రాజ్యాంగ బద్ధమైన అసెంబ్లీకి జగన్ రారు ● మంత్రి పార్థ సారధి హెచ్చరిక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నాయకులు బల ప్రయోగంపేరుతో, పరామర్శల పేరుతో, ర్యాలీల పేరుతో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి కొలుసు . పార్థసారధి హెచ్చరించారు. సాక్షి ఛానల్ లో మహిళా సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడినందుకు నిరసన తెలియజేయడానికి అక్కడికి వచ్చిన మహిళలు, పోలీసులపై వైసీపీ కార్యకర్తలు, నాయకులు చెప్పులు, రాళ్లు విసిరారని ఆయన చెప్పారు. ఇదంతా ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. రైతు సమస్యల పరిష్కారానికి నిరసన తెలియ చేసే సమయంలో రైతుల్ని కాపాడాలి, కోకో రైతుల గోడు పట్టించుకోవాలి అని ప్లకార్డులు ఉండాలిగానీ... ఎవరైనా సరే రండి తొక్కిపడేస్తామని ప్లకార్డులు ప్రదర్శిస్తారా? ప్రజాస్వామ్యంలో ఇలా చేయొచ్చా? జగన్ పొదిలిలో చేసింది రైతులను పరామర్శించడానికి చేసిన ర్యాలీయా? లేక విధ్వంసాలు సృష్టించడానికి చేసిన ర్యాలీయా అనే అనుమానం కలుగుతోందన్నారు.

ఇది కేవల వైసీపీ నేర ప్రవృత్తిని ప్రదర్శించడానికి చేసిన ర్యాలీ అని అర్థమౌతోంది. దీన్ని ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. పరామర్శ ముసుగులో ఇటువంటి విధ్వంసకర పనులు చేసేవారిని రైతు సోదరులు క్షమించరు. సమాజంలో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని మహిళలు, వారిని రక్షించబోయిన పోలీసులమీద రాళ్లు, చెప్పులు వేశారు. ఈ ర్యాలీలో అక్కడక్కడ రౌడీలను పెట్టి వారి చేత రాళ్లు వేయించారు. వైసీపీకి రైతుల సమస్యలు, ప్రజల సమస్యల పై చిత్తశుద్ధి లేదు. ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం కలిగినవి పార్లమెంటు, అసెంబ్లీ. జగన్ తన స్వార్థం కోసం, పదవీ కాంక్షతో రాజ్యాంగబద్ధమైన అసెంబ్లీకి రారు. ప్రజల సమస్యలు ప్రస్తావించరు. ఒకవేళ రైతుల సమస్యలపట్ల, రాష్ట్ర ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఆయన కోరారు. తప్పులుంటే ప్రభుత్వాన్ని నిలదీయాలి, ప్రభుత్వం నుంచి సమాధానం కోసం ప్రయత్నించాలి. అంతేగాని ఇలా అసెంబ్లీకి రాకుండా ఉండడం తప్పు. బాధ్యత గల ప్రతిపక్షం అలా చేయదు. అసెంబ్లీలో ప్రజల సమస్యలు చర్చించిన ప్రజా ప్రతినిధులను ప్రజలు ప్రశంసిస్తారు. ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ఎలా, ఎవరు నిలదీస్తారో అని ప్రజలు ఆసక్తిగా చూస్తుంటారు. ప్రజలే న్యాయ నిర్ణేతలు అని జగన్ గమనించాలి. జగన్ అకారణంగా అసెంబ్లీని ఎగ్గొట్టారు. ఆయన రాకపోతే రాష్ట్రానికి నష్టం లేదు. జగన్ అసెంబ్లీలో ఉన్న అరగంట కూడా నాకు పదవి ఇవ్వమని మాట్లాడుతూ విలువైన సభా సమయాన్ని వృథా చేశారు. జగన్ విద్యార్థుల సమస్యలపై ఒక్కసారైనా స్పందించారా? కూటమి ప్రభుత్వం ఈ యేడాది కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం డబ్బులిచ్చింది. వైసీపీ నాయకులు గమ్యం లేని సంక్షేమ కార్యక్రమాలు చేశారు. మేము గమ్యం, లక్ష్యం, ఒక భవిష్యత్తుకు పునాది లాంటి కార్యక్రమాలు చేస్తున్నాం. నేడు దాదాపు 34 వేల కోట్లు ఎన్టీఆర్ భరోసా, 67 లక్షల పైచిలుకు విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కూడా అందజేశాం. త్వరలో కొన్ని లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం అందించబోతున్నాం. ఫీజురీయంబర్స్ మెంట్ ద్వారా విద్యార్థుల చదువుకు మంచి భవిష్యత్తును కల్పిస్తున్నాం. రైతుల పట్ల ఈ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది. వైసీపీ ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.16వేల కోట్లు రైతులకు చెల్లించాం. రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం ప్రతి రైతుకు రూ.14 వేలు రైతు భరోసా ఇస్తే.. అన్నదాత సుఖీభవ పథకం కింద మేం రూ. 20 వేలు ఇస్తున్నాం. రైతుల్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎవరికీ తీసిపోదు. ఈ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవనే అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేర ప్రవృత్తి రాజకీయాలను నడుపుతోంది. రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. గతంలో అరాచక శక్తుల పీచమణచిన ప్రభుత్వం టీడీపీ. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అదేబాటలో నడుస్తోంది. గతంలో చంద్రబాబు పాలనలో హైదరాబాద్ లో అల్లర్లకు తావులేకుండా చేశారు. అల్లర్లను రూపుమాపారు. హైదరాబాద్ ను ఎంతో అభివృద్ధి చేశారు. వైసీపీ నాయకులు ఈ రాష్ట్రంలో విధ్వంసకర రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. శాంతియుత నిరసన చేస్తున్న మహిళలపై దాడి చేసిన వైసీపీ మూకలు మానవత్వ హీనులు. వైసీపీ నాయకులు సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం దీన్ని చూస్తూ ఊరుకోదని మంత్రి పార్థసారధి తెలిపారు.



# నిడమానూరు-మహానాడు 4 వరసల ఫ్లైఓవర్

● సంయుక్త డీపీఆర్‌కు ఎన్‌హెచ్, మెట్రో శ్రీకారం ● మొత్తంగా రూ.150 కోట్లు ఆదా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 16వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు సంయుక్త డీపీఆర్ తయారుకానుంది. ఇప్పటికే జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) రూ.600 కోట్లతో 7 కిలోమీటర్ల మేర నిర్మించే నాలుగు వరసల సింగిల్ ఫ్లై ఓవర్‌కు, మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు 4.7 కిలోమీటర్ల మేర రూ.500 కోట్లతో నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు డీపీఆర్‌లను వేర్వేరుగా తయారు చేశాయి. కానీ, ఫ్లై ఓవర్, మెట్రో ఎలివేటెడ్ కారిడార్స్ రెండూ వేర్వేరుగా ఎన్‌హెచ్ అభివృద్ధి చేయటం సాధ్యం కాదు కాబట్టి మెట్రో కారిడార్ వరకు డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. ఎన్‌హెచ్, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీ) మధ్య కుదిరిన ఏకాభిప్రాయం మేరకు డబుల్ డెక్కర్ ప్రతిపాదనకు అంగీకరించారు. డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాల్సిందిగా ఏపీఎంఆర్‌సీ నుంచి కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ (మోర్తు)కు ప్రతిపాదనలు అందాయి. ప్రస్తుతం ఈ అంశం మోర్తు దగ్గర పెండింగ్‌లో ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి గడ్కరీ మధ్య ఈ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినా మోర్తు నుంచి అధికారికంగా అనుమతులు రావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వటంతో ఇక ఆలస్యం కాకుండా ఉండేందుకు కంబైన్డ్ డీపీఆర్ తయారు చేయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఏపీఎంఆర్‌సీ అధికారులే కంబైన్డ్ డీపీఆర్‌ను తయారు చేయించాలని నిర్ణయించారు.

బాలాజీ రైల్ కంపెనీ లిమిటెడ్ అనే సంస్థకు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం కంబైన్డ్ డీపీఆర్‌కు రూపకల్పన జరుగుతోంది.

**బహుళ ప్రయోజనమే..**
డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ వల్ల ఎన్‌హెచ్, మెట్రో అధికారులకు వ్యయం తగ్గుతుంది. నిడమానూరు జంక్షన్ నుంచి మహానాడు జంక్షన్ వరకు 7 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్ నిర్మించాలనుకున్న 4 వరసల ఫ్లై ఓవర్‌కు రూ.600 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అదే మెట్రో కారిడార్‌తో సంయుక్తంగా చేపట్టడం వల్ల ఎన్‌హెచ్‌కు రూ.100 కోట్ల మేర ఆదా అవుతుంది.

అలాగే, నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ వరకు మెట్రో రైల్ కార్పొరేషన్ నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు కూడా ఖర్చు తగ్గుతుంది. రూ.500 కోట్లు అంచనా వ్యయం కాగా, రూ.50 కోట్ల మేర తగ్గుతుంది.

**డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణం ఏపీఎంఆర్‌సీదే..**
డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ మాత్రమే చేపట్టనుంది. తామే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మిస్తామని ఆ సంస్థ ప్రకటించింది. నాలుగు వరసల ఫ్లై ఓవర్‌పై మెట్రో ఎలివేటెడ్ కారిడార్ వస్తున్న నేపథ్యంలో భూగర్భ పిల్లర్లను ఆ స్థాయిలో నిర్మించాల్సి ఉంటుంది.

## పవన్ కళ్యాణ్‌పై రోజా సంచలన వ్యాఖ్యలు



సుపరిపాలన కాదు సుద్దు దండగా పాలన అని మాజీ మంత్రి ఆర్కే ఆరోజా అన్నారు. రూ.1,60,000 కోట్లు అప్పు చేయడం సుపరి పాలన? అని ప్రశ్నించారు. తాజాగా ఆమె మీడియాతో మాట్లాడారు. రూ. 81వేలకోట్లు ప్రజలకు ఎగనామం పెట్టడం సుపరిపాలన ? సూపర్ సిక్స్ అమలు చేయకపోవడమే సుపరి పాలన అంటారా? ఆడపిల్లను అత్యా చారాలు చేయడం చంపడం సుపరిపాలన ? రాష్ట్రం మొత్తం గంజాయి డ్రగ్స్ డోర్ డెలివరీ చేయడం, విద్యుత్ ఛార్జీలు పెంచడం సుపరిపాలన అంటారా? సీబీఎన్ అంటేనే ఒక పెద్ద మోసం.. సి అంటెడ చీటింగ్ బి అంటే బాదుడే బాధుడు, ఎన్ అంటే నేరాలు.. అధికారికంలోకి రావడమే పెట్రోల్, డిజిల్, విద్యుత్ ఛార్జీలు పెంచారు పొదలి లో జగన్ కొచ్చిన జన సునామిని చూసి భయ పడి తల్లికి వందనం అమలు చేశారు. అమ్మ ఒడి పథకం చరిత్రలో నిలిచిపోతుంది అందుకే మీరు అ పథకం అమలు చేస్తున్నారు.. జగన్ స్కూల్స్ అభివృద్ధి కోసం రెండు వేలు డబ్బు కట్ చేస్తే సైకో అన్నారు. ఇప్పుడు మిమ్మల్ని సైకో అనాలా సైతాన్ అనాలా? లోకేషాజోకేషా.అని నవ్వకుంటున్నారు అని రోజా వ్యాఖ్యానించారు. అనంతరం పవన్ కళ్యాణ్‌పై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఎక్కడ చస్తే నాకేంటి అన్నట్టు పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు. తనకు ప్యాకేజీ, పవర్ ఉంటే చాలు అని పవన్ ఉన్నారని.. విద్యార్థులకు, రైతులకు ఇబ్బందులు పడుతున్న పవన్ నిద్రపోతున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పిరిడ్ ముగిసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు అధికారులు, వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. కూటమీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని.. రైతుల్లో కూడా కులాన్ని చూసి మోసం చేస్తున్న ప్రభుత్వం ఓటమి ప్రభుత్వమన్నారు. సనాతన యోధుడు పవన్ కళ్యాణ్ ఏమయ్యాడో తెలియడం లేదని.. వరుసగా ఆలయాలు కూలిపోతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు.

# ఏపీ, తెలంగాణ రైలు ప్రయాణీకులకు మోడీ మరో వరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల కోసం కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైల్వే మౌలిక వసతుల పెంపు పైన కేంద్రం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. వందేభారత్ సహా పలు రైళ్ల కేటాయింపులోనూ ప్రాధాన్యత ఇస్తోంది. రెండు రాష్ట్రాల్లోనూ అనేక స్టేషన్లను ఆధునీకరించింది. కొత్తగా వందేభారత్ స్లీపర్ కేటాయింపు పైన ప్రతిపాదనలు స్వీకరించింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య అనుసంధానం కోసం మరో కొత్త రైల్వే లైన్ నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తూ కేంద్రం తాజాగా ఆదేశాలు ఇచ్చింది. కేంద్రం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలకమైన నల్లపాడు–బీబీనగర్ (పగిడిపల్లి) రెండో రైల్వే లైను నిర్మాణానికి ఈ ఏడాది (2025–26)కి 452.36 కోట్ల రూపాయలు కేటాయించింది. ఎంతో కాలంగా ఈ లైన్ నిర్మాణం కోసం వేచి చూస్తుండగా.. ఇప్పుడు నిధుల కేటాయింపుతో పనులు వేగం పుంజుకునే అవకాశం ఉంది. పనులు పూర్తి చేసేందుకు అయిదేళ్ల కాల పరిమితిని రైల్వే శాఖ తాజాగా నిర్ణయించింది. విష్ణువురం–కుక్కడం మధ్య 55 కిలో మీటర్లు, కుక్కడం–వొలిగొండ మధ్య 75 కిలో మీటర్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. రెండో దశలో నల్లపాడు–బెల్లంకొండ మధ్య 56 కిలో మీటర్ల పనులకు టెండర్లు పిలిచేందుకు సిద్ధమవుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు ఈ లైన్ కీలకంగా మారుతోంది. పెరుగుతున్న రైళ్ల సంఖ్యకు అనుగుణం గా రెండో లైన్ అవసరాన్ని ఇప్పటికే ఎంపీలు రైల్వే శాఖకు వివరించారు. ఇప్పుడు నిధుల కేటా యింపు తో రెండో రైల్వే లైను నిర్మాణం, విద్యుదీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ మార్గాన్ని మొత్తం 6 దశల్లో పూర్తి చేయాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణ యం తీసుకున్నారు. రు. 10 మేజర్, 259 మైనర్ వంతెనల నిర్మించనున్నారు. ఈ మార్గంలో వచ్చే డిసెంబర్ కు కనీసం 30 కిలో మీటర్ల మార్గం పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా ఖరారు చేసారు. రైల్వేలైను నిర్మాణానికి మొత్తం 200 హెక్టార్ల భూమి అవసరమని ఇప్పటికే అధికారులు అంచనా వేశారు. ఇందులో ఏపీ పరిధిలో 135 హెక్టార్లు కాగా, మిగిలింది తెలంగాణలో సేకరిస్తున్నారు. ప్రయాణికుల రద్దీ, అవసరాల దృష్ట్యా ఈ మార్గాన రెండో రైల్వే లైను నిర్మాణానికి కేంద్రం అనుమతించింది. ఈ మార్గంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో పాటు సికింద్రాబాద్ నుంచి దక్షిణాది రాష్ట్రాలకు రాకపోకలు సాగించేందుకు ఇది కీలకమార్గం కావడంతో ఈ లైను పనులను ఉన్నతాధికారులు నేరుగా పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తయితే రైలులో గుంటూరు నుంచి సికింద్రాబాద్ కేవలం 3 గంటల్లోనే చేరుకోనేలా వెసులుబాటు కలగనుంది.

## నీట్ ర్యాంకర్లకు సీఎం అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నీట్ యూజీ –2025 పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించిన వైద్య విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఈ పరీక్షల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు చాలా మంచి ఫలితాలు సాధించారన్నారు. 18వ ర్యాంకు సాధించిన తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్‌కు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే 19వ ర్యాంకు ఏపీకి చెందిన దర్బా కార్తీక్ రామ్ కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## నీట్ ర్యాంకర్లకు లోకేష్ అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ యూజీ పరీక్షా ఫలితాల్లో టాప్–100లో రాష్ట్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించడం పట్ల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. 19వ ర్యాంకు సాధించిన డి.కార్తీక్ రామ్ కిరీటి, 56వ ర్యాంకు సాధించిన కె.మోహిత శ్రీరామ్, 59వ ర్యాంకు సాధించిన డి.సూర్యచరణ్, 64వ ర్యాంకు సాధించిన పి.అవినాష్, 70వ ర్యాంకు సాధించిన వై.సమీర్ కుమార్, 92వ ర్యాంకు సాధించిన టి.శివమణిదీప్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలిపారు. దేశస్థాయిలో నిర్వహించిన పోటీపరీక్షలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు రాణించడం సంతోషంగా ఉందన్నారు.. విద్యార్థులు తమ ప్రతిభతో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి గర్వకారణంగా నిలిచారన్నారు.. వైద్య వృత్తి ద్వారా భవిష్యత్ లో ప్రజలకు సేవలందించాలని ఆయన కోరారు.

## తపాలా ఉద్యోగులను పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి



ఏపి స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామీణ తపాలా ఉద్యోగులను పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం చేస్తామని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పేర్కొంది. దేశవ్యాప్తంగా 30 వేల పోస్టల్ కార్యాలయాలు ఉంటే గ్రామీణ ప్రాంతాల్లోనే 25,000 పైచిలుకు ఉన్నాయని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ గౌరవ సలహాదారు బల్లి ముంత వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం బుట్టాయిపేటలో మచిలీపట్నం టౌన్ హాల్ వెనుక ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన మందిరం లో జరిగిన యూనియన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం ఆగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తూ ఎనిమిది గంటలకు మించి అదనంగా వెట్టిచాకిరి చేస్తూ రిటైర్ అయిన తర్వాత పెన్షన్ కూడా తీసుకోలేని దుర్భర పరిస్థితుల్లో గ్రామీణ తపాలా ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 2,70,000 మంది దేశవ్యాప్తంగా అభద్రతాభావంలో పనిచేస్తున్నారన్నారు. అనారోగ్య కారణాలు రీత్యా డిపార్ట్మెంట్ ఉద్యోగులకు 25 లక్షల వరకు క్లెయిమ్ చేసుకుని అవకాశం ఉండగా, గ్రామీణ తపాల ఉద్యోగులకు ఆ సదుపాయం లేకపోవడం విచారకరమన్నారు. తపాలా శాఖలో అన్ని సంఘాలు కలిసి జులై 9 కి సమ్మె లో పాల్గొనేందుకు సన్నద్ధంగా ఉన్నాయని, సమ్మె నోటీసులు ఇచ్చామని అన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో కొడాలి పోస్ట్ ఆఫీస్ లో జిడిఎస్ అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తున్న తుమ్మల వెంకట కృష్ణారావును పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. యూనియన్ నాయకులు మచిలీపట్నం డివిజన్ లోని పోస్టల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూల్ ఆఫ్ లా సాక్షి యాజమాన్యానికి వర్తించదా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా భావ ప్రకటనా స్వేచ్ఛపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీనియర్ సంపాదకులమంటూ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పలువురిపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో మీడియా స్వేచ్ఛను హరించినప్పుడు సోకాల్డ్ సీనియర్ సంపాదకులు నిద్రపోయారా.. అంటూ ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడ్డం, అవమానాలకు గురి చేసే వ్యాఖ్యలు, వ్యక్తిత్వ హననం వంటివి భావ ప్రకటనా స్వేచ్ఛ పరిధిలోకి రావని అన్నారు.

**రూల్ ఆఫ్ లా వారికి వర్తించదా..**
రూల్ ఆఫ్ లా సాక్షి యాజమాన్యానికి, సాక్షిలో పని చేసే సిబ్బందికి వర్తించదా.. అని యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు. వైఎస్ పాలనలో, జగన్ హయాంలో మీడియా వాచ్ పేరుతో నాటి ప్రభుత్వాలు నల్ల చట్టాలు తీసుకురాలేదా అని నిలదీశారు. నాడు భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగినట్టు కాదా అన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి సహా ఇంకొన్ని టీవీ ఛానెళ్లను నాటి ప్రభుత్వాలు కంట్రోల్ చేసే ప్రయత్నం చేయలేదా.. నాటి ప్రభుత్వాల తీరు భావ ప్రకటనా స్వేచ్ఛకు.. ఆర్టికల్ 19(1)కు విరుద్ధంగా లేదా.. రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న సోకాల్డ్ సంపాదకులు నాడు నిద్ర పోయారా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధంగా నాటి ప్రభుత్వాలు వ్యవహరిస్తే నాడు ఎందుకు తప్పు పట్టలేదని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా సాక్షి పత్రిక, ఆ ఛానెల్ ప్రజా ప్రతినిధులను అవమానించేలా దుష్ప్రచారం చేస్తూనే ఉన్నాయని, సాక్షి మీడియా తన దుష్ప్రచారంతో పరిపాలనకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తూనే ఉందని యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం




ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమానం రన్‌వేపైనే ఉండాల్సి వచ్చింది. ఈ కారణంగా ప్రయాణం 7 గంటల సేపు ఆలస్యం కానుంది. ఈ ఘటనపై సదరు సంస్థ స్పందించింది. వివరాల్లోకి వెళితే ఎయిరిండియా విమానం ఐఎక్స్ 1511 ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ విమానాశ్రయం నుంచి పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాకు బయలుదేరాల్సి ఉంది. టేకాఫ్‌కు కాసేపటికి ముందు విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని వెంటనే గుర్తించిన సంస్థ అప్రమత్తమైంది. దీంతో విమాన ప్రయాణాన్ని నిలిపివేసింది. 7 గంటలు ఆలస్యంగా బయలుదేరనుందని తెలిపింది. ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి ఒకరు స్పందించారు. "టేకాఫ్‌కి కాసేపు ముందే సాంకేతిక లోపాన్ని గుర్తించాం. ఆలస్యం కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. వారికి రీషెడ్యూల్ లేదా రీఫండ్ చేసేందుకు సంస్థ సిద్ధంగా ఉంది" అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య పొలిటికల్ వార్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ హాట్‌గా మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మరోసారి పొలిటికల్ వార్ రాజుకుంది. భద్రకాళీ చెరువు పూడికతీత పనులపై నెలకొన్న రాజకీయ రగడ చర్చనీయాంశంగా మారింది. ఒక్కసారిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య రాజకీయాలు భగ్గుమన్నాయి. మాటల తూటాలతో రెండు పార్టీల్లోని నేతలు రెచ్చిపోయారు. భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో నిధుల దుర్వినియోగం జరిగిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆరోపణలు చేశారు. వినయ్ భాస్కర్ వ్యాఖ్యలపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్లు ప్రకటించినా ఎవరూ ముందుకు రాకపోవడంతో పనులు ఆలస్యమయ్యాయని వినయ్ భాస్కర్ అన్నారు. పూడికతీత పనుల్లో ఎలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని ఆయన చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌ని చర్చకు రమ్మను తాను సిద్ధమని నాయిని రాజేందం రెడ్డి సవాల్ విసిరారు. గతంలో కుడాకు ఒక రూపాయి అయినా నిధులు తెచ్చినట్టు రుజువు చేస్తే ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తానని నాయిని రాజేందర్‌రెడ్డి ఛాలెంజ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు సామాజిక ఉగ్రవాదులు వీళ్లను ఎన్‌కౌంటర్ చేయాలని నాయిని రాజేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతల పరిస్థితి దొంగే దొంగా అన్నట్లుగా ఉందని విమర్శించారు. అప్పుడు మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆధ్వర్యంలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. బీఆర్ఎస్ చీడ పురుగులలాంటి వాళ్లు... వీళ్లను వెంటనే జైళ్లో పెట్టాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. తాము కక్ష సాధింపు చర్యలకు దిగితే ఇక్కడి బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌కి పారిపోతారని నాయిని రాజేందర్‌రెడ్డి విమర్శించారు.

## తెలంగాణలో స్థానిక సంస్థల

# ఎన్నికలకు రంగం సిద్ధం

**● మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ● సోమవారం కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణపై చర్చ ● ఈ నెలాఖరులోపు ఎన్నికలకు నోటిఫికేషన్ ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రాబోతుందని అన్నారు. త్వరలో ఎన్నికల తేదీలు ప్రకటిస్తారని చెప్పారు. ఆదివారం మంత్రి పొంగులేటి ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై రేపటి (జూన్16) కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. అనంతరం సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. నాయకులు నేతలు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఎన్నికలు రావడానికి మరో 15రోజుల గడువు మాత్రమే ఉందని అన్నారు. కాబట్టి ఆయా గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని సూచించారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. రాబోయే వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట నుంచి ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సన్నాలకు రైతు బోనస్ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని చెప్పారు. మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదని.. వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

**రైతులకు ఏరువాక శుభాకాంక్షలు..**

అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక కార్యక్రమంలో పాలుపంచుకున్నాను. ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించే రైతులకు ఏరువాక శుభాకాంక్షలు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తర్వాత రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు మా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా అందిస్తున్నాం. గత కేసీఆర్ ప్రభుత్వం వారి స్వార్థం కోసం మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్ట్‌ను వదిలేస్తే, వాటిని పూర్తి చేస్తూ సాగునీరు ఇబ్బందులు లేకుండా ఒక్క ఎకరానికి ఇబ్బంది లేకుండా నీటిని అందిస్తున్నాం. ఆ భగవంతుడి దయతో ఈ సంవత్సరం పదిహేను రోజుల ముందే నైరుతి రుతుపవనాలు పలకరించాయి. వ్యవసాయ సీజన్ కూడా మొదలైంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**నేటి నుంచి రైతు భరోసా..**



ఆనాటి ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు రైతు బంధు ఇస్తే జూన్ 16 నుంచి వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం రూ. 12 వేలు మా ప్రభుత్వంలో ఇస్తాం. రాష్ట్ర ప్రజల తరవున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. ఆనాటి ప్రభుత్వం రూ.17 వేల కోట్లు రుణమాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేసింది. రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చాం. రేపటి నుంచి మూడోసారి ఇస్తాం. వరి వేస్తే ఉరే అని గత కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టింది. పేదల, రైతు పక్షపాత ప్రభుత్వంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. అయినా దేశంలో ధాన్యం పండించిన రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఉచిత కరెంట్, రైతు భరోసా ,నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది. రాష్ట్రంలో రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరుకున్నారు.

# తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్

**● మహిళా సాధికారత దిశగా తెలంగాణ ఆర్టీసీ ● మంత్రి పొన్నం సహకారంతో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు డ్రైవర్ గా సరిత ● మంత్రి కి ధన్యవాదాలు తెలిపిన మహిళా డ్రైవర్ ● ఆర్టీసీ డ్రైవింగ్ విభాగంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ లో ఆర్టీసీ లో తొలి మహిళా డ్రైవర్ గా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సిత్య తండా కు చెందిన వి.సరిత మిర్యాలగూడ డిపో లో జేబీఎం సంస్థ నుండిఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు మహిళా డ్రైవర్ గా విధుల్లో చేరారు.సరిత హైదరాబాద్ టూ మిర్యాలగూడ బస్సు ను నడుపుతున్నారు. గతంలో ఢిల్లీలో రవాణా సంస్థలో 10 సంవత్సరాలు డ్రైవర్ గా విధులు నిర్వహించారు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా తనకు స్వస్థలం లో డ్రైవర్ గా అవకాశం ఇవ్వాలని ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో సంస్థ ప్రతినిధులతో మాట్లాడి తెలంగాణ ఆర్టీసీ మిర్యాలగూడ డిపో నుండి నియమించారు. తనకు అవకాశం ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి మహిళా డ్రైవర్ సరిత ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందని ఇప్పటికే మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రత్యేక పథకాలు ,తాజాగా ఆర్టీసీ లో మహిళా డ్రైవర్ గా అవకాశం ఇవ్వడం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళా డ్రైవర్ వి.సరిత ను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి పొన్నం

హుస్నాబాద్ ఎమ్మెల్యే కార్యాలయం నుండి పోచమ్మ ఆలయంలో కుటుంబసమేతంగా అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ పట్టణంలో రెండవ వార్డులో ఉన్న శ్రీ పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా ప్రజల్లోకి వెళ్లాలని రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం మరింత ముందుకు సాగాలని అమ్మవారిని వేడుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్.

**సంతాప ప్రకటన**

నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నదిలో స్నానం చేస్తూ ఐదుగురు యువకుల మృతి చెందడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ కి ఓ చెందిన కుటుంబం బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చి ఈరోజు ఉదయం గోదావరి లో స్నానానికి వెళ్ళి ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందారని సమాచారం తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ ల వద్దకు నదుల వద్దకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల జనవరి లో



కొండపోచమ్మ సాగర్ లో ఐదుగురు యువకులు , వారం రోజుల క్రితం మేడిగడ్డ ప్రాజెక్ట్ లో పడి ఆరుగురు యువకులు మృతి చెందరు. ఇలాంటి ఘటనలు జరగకుండా తల్లిదండ్రులు వారి పిల్లలను నదులు ,కాలువలు ప్రాజెక్ట్ ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్ ల ,కాలువల వద్ద లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి మంచి భవిష్యత్ కలిగిన యువకులు ఇలా చనిపోవడం బాధాకరమని వారి కుటుంబానికి దైర్యం ప్రసాదించాలని ఆ దేవుడిని వేడుకున్నారు. బాసర గోదావరి నదిలో మృతి చెందిన ఐదుగురు యువకులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# రాజ్యాంగాన్ని సవరించాలి

**● బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి ● బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి ● కేంద్రంలో ఖాళీగా ఉన్న 15 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ● చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి ● బీసీల అభివృద్ధికి ఆటంకంగా మారిన క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు రాజ్యంగ బద్ధమైన హక్కులు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 15 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదివారం బీడీఎల్, ఓబీసీ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బీడీఎల్, డీఆర్‌డీఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు వి. హనుమంత రావు, బి.సి కమిషన్ చైర్మన్ నిరంజన్ బి.సి నాయకులు పగిళ్ళ సతీశ్, పల్లగొర్ల మోదరాందేవ్, రవి యాదవ్, వృద్ధి గౌడ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని కోరారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బిసి వ్యతిరేక వైకరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్ల లలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిపార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అన్నీ పార్టీలతో చర్చిస్తున్నాం. త్వరలోనే బి.సి లకు మంచి రోజులు వస్తాయన్నారు. 56 ప్రధానమంత్రి నరేంద్రమోడీ బీసీ వర్గానికి చెందినవారు. బీసీలంతా నరేంద్ర మోడీ పై ఆశలు పెట్టుకున్నారు. జనాభా. లెక్కలలో కులాల వారి లెక్క తీయాలని ప్రధాని ప్రకటించడం ఒక చరిత్ర, ఇప్పుడు బి.సి.ల శకల ప్రారంభమైంది. నరేంద్ర చడీ హయాంలో బీసీ బిల్లు పెడతారు అని ఆశిస్తున్నాం. బీసీల కు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ పార్లమ్మెటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశాడు. ఈ 76 సంవత్సరాలు బీసీలకు దక్కువాల్సిన రాజకీయ పదవులు ఉద్యోగాలు దక్కకుండ పోయాయి, ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అణిచివేస్తునారని విమర్శిం చారు. జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో, కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతం పెంచాలని, చట్టసభలలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పట్టాలని అలాగే బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలలో రిజర్వేషన్ కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. రిజర్వేషన్లపై విధించిన గరిష్ట పరిమితి 50 శాతంనూ సుప్రీం కోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేనందున బిసి/ ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటీవల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చెల్లుతాయని, 50% గరిష్ట పరిమితి కూడా సరికాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అలాగే 103వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ 50 కారం గరిష్ట పరిమితి తొలగించి ఈడబ్ల్యూఎస్ లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వం చట్టల చేసింది. దీనితో రిజర్వేషన్లపై ఉన్న గరిష్ట పరిమితి తొలగిపోయింది. రిజర్వేషన్లపై న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా యున్న అవరోధాలు తొలగిపోయాయి. కావున వెంటనే బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం కేంద్రంలో 27 శాతం నుంచి 50 శాతం పెంచాలని కోరారు పెంచడానికి కేంద్ర ప్రభుత్వానికి ఏలాంటి అడ్డలకులు లేవు. ఇటీవల చత్తీస్ గడీ ప్రభుత్వం రిజర్వేషన్లను 70 శాతంకు జార్ఖండ్ ప్రభుత్వం 71 శాతంకు రిజర్వేషన్లు పెంచారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడ పెంచడానికి సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణా ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్లను 29 శాతం నుంచి 52 శాతలకు పంచాలని కోరారు. బీఓఎల్ మీదాని, ఈసీఈడబ్లూఎఫ్సీ తో సహ అన్నీ ప్రభువ రంగా సంస్థలతో లక్షలాది ఉద్యోగులు ఖాళీగా యున్నవి వీటిని రద్దీ దీయాలని కోరారు. కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలలో, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో 16 లక్షలు ఖాళీలు పండింగ్లో పడుతున్నారని కృష్ణయ్య ద్వజమెత్తారు. ఒక రైల్వే శాఖలో 3 లక్షల 53 వేల ఉద్యోగాలు వివిధ బ్యాంకులలో ఒక లక్ష 30 వేల ఉద్యోగాలు రక్షణ రంగ సంస్థలలో నాలుగు లక్షల 30 వేల ఉద్యోగాలు, ఇలా వివిధ శాఖలలో మొత్తం 16 లక్షల ఉద్యగాలు ఖాళీగా ఉన్నవి. వీటి భర్తీకి చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రిని కోరారు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వలు ఉద్యోగులు రట్టైర్ అయిన దశబ్దాల తరబడి భర్తీ చేయకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఒక ఎమ్మెల్యే, ఎంపీ, ఖాళీ ఏర్పడితే ఆరు నెలల లోవు ఎన్నికలు జరపాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. కాని ఉద్యోగాల ఖాళీల విషయం లో రాజ్యాంగంలో పేర్కొనకపో వడంతో పాలకుల ఇష్టాయ్యి కు లోనై ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడం తో ప్రభుత్వ పాలనా–అభివృద్ధి సంక్షేమ కార్యక్రమల అమలు స్తంభించి పోతుంది. శాఖల ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు చాలా కీలకమైనవి ఒక అసెంబ్లీ ఎమ్మెల్యే లేకపోయినా ప్రభుత్వం



నడుస్తుంది. కానీ ఒక అధికారి డాక్టర్ ఇంజనీర్ లేకపోత ప్రభుత్వ కార్యకలాపాలు ఎలా నడుస్తాయని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బి.సి లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాస్త్రం'కు పెంచాలని కోరారు. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న కిమీ లేయర్ ను తొలగించాలని, బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుకరావాలని, ప్రపంచీకరణ, సరళీకృతి, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్దయెత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీమ్ కోర్టు– హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ.బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి లకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ మరియు ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని కోరాడు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కలలో బి.సి కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు.

## కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని కోరారు. ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు. తాజాగా విదేశీ పర్యటన ముగిసిన నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఉద్విగ్నత నెలకొంది. నేటి విచారణలో ఏం జరుగుతుందన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఫార్ములా ఈ రేసును తలపెట్టిన తీరుపై గత ఎనిమిది నెలలుగా ఏసీబీ విచారణ జరుగుతోంది. ఈ సమయంలో అనేక అధికారులను ప్రశ్నించగా, కేసులో విదేశాలకు కోట్లు మళ్లించడంపై ముఖ్యమైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రివర్గ ఆమోదం లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రస్తుత ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి తదితరులను విచారించింది. గతేడాది డిసెంబరు 19న ఫార్ములా ఈ రేసుకు సంబంధించి అధికారికంగా కేసు నమోదు చేసిన అధికారులు, దర్యాప్తు లో భాగంగా కేటీఆర్‌ను కూడా ఒకసారి ప్రశ్నించారు. ఇప్పుడు మరోసారి విచారణకు పిలవడం కేసు వేగం పుంజుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా

## స్థానిక ఎన్నికలా : శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని ప్రకటించడం బీసీలకు చేస్తున్న అన్యాయమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానితో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లపై బీసీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తోందని దుయ్యబట్టారు. బిల్లును కేంద్రానికి పంపి చేతులు దులువుకోవడం సరికాదన్నారు. రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అక్కరకు రాని పదవులే బీసీలకు ఇస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

### జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది

## రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

'తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది అంటూ ఎద్దేవా చేశారు.

## తెలంగాణాకు అన్యాయం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



తెలంగాణ బ్యూరోప్రతినిధి :తెలుగు రాష్ట్రాల్లో వర్షాల పరిస్థితి గందరగోళంగా మారింది. భారత వాతావరణ శాఖ తాజా బులిటెన్ ప్రకారం, జూన్ 17వ తేదీ వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నా, వాస్తవ పరిస్థితులు మాత్రం కొంత భిన్నంగా కనిపిస్తున్నాయి. తెలంగాణలో ఆదివారం రోజంతా మేఘాలు కమ్ముకున్నా, వర్షం మాత్రం కొన్ని చోట్లే కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు మధ్య, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో సాయంత్రం తరువాత జల్లులు పడొచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఎక్కడా భారీ వర్షాలు పడే అవకాశం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ మేఘావృత వాతావరణమే కనిపించినా, వర్షాలు పెద్దగా ఉండే సూచనలు లేవు. ఒక్క విశాఖపట్నంలో మాత్రం మధ్యాహ్నం తరువాత తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో రాత్రి 10 గంటల వరకు కొన్ని చోట్ల జల్లులు పడొచ్చని అంచనా. అయినప్పటికీ, రాష్ట్రం మొత్తంగా చూసినప్పుడు పొడి వాతావరణమే కొనసాగుతోంది. ఇదే సమయంలో కర్ణాటక, కేరళల్లో మాత్రం భారీగా వర్షాలు పడుతున్నాయి. అక్కడ 24 గంటల్లో 20 సెంటీమీటర్లకుపైగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అరేబియా సముద్రం నుంచి వచ్చే గాలుల వేగం గణనీయంగా పెరిగింది. అక్కడ గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచుతున్నాయి. ఈ గాలుల ప్రభావం కర్ణాటక, ఏపీ, తెలంగాణల మీద పడుతున్నప్పటికీ, బంగాళాఖాతం నుంచి వచ్చే గాలులు మాత్రం ఈ రాష్ట్రాలను తాకడం లేదు. తెలంగాణలో గాలి వేగం సగటున 18 కిలోమీటర్లుగా, ఏపీలో 21 కిలోమీటర్లుగా నమోదవుతోంది. ఉష్ణోగ్రతల విషయానికి వస్తే, తెలంగాణలో 33 నుండి 34 డిగ్రీల సెల్సియస్, ఆంధ్రప్రదేశ్‌లో 33 నుండి 37 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 16 జూన్ 2025

suryaeditpage@gmail.com

## అంతర్లీన ముఖం



ఒకే ముఖం కాదు మనిషికి
ఎన్నో మొహాలు,ఎన్నో రూపాలు
ఏదీ నిజమో..ఏదీ అబద్ధమో...?
సజ్జన ముఖం
ఉదయపు ముసుకబారిన గులాబీ,
వంచన ముఖం చీకటి మాటలు
తడి జేబులో దాచిన పాత కత్తి
అవసరానికి మలచుకునే
మోసపు మాస్క్ మొఖాలెన్నో
ప్రతి పలుకు పరదాలోంచి
ప్రతి చూపు ఒక విన్యాసం
వేషంలోనే విలాసం
వాస్తవం లో విలాపం
బయట ధర్మం పాటించినట్టు,
లోపల లాభం ఆశించినట్లు
మనిషి రంగుల దర్పణం,
చూపేదంతా నిజం కాదు
వెనకటి సత్యం దాచినవాడికి
ముందునిల్చే నవ్వు ఓ కవచం.
బయటి శాంతి,లోపల యుద్ధం
క్షణంలో మారే ధృతరాష్ట్ర కౌగిలి
ఒకే మనిషి ఎన్నో ముఖాల నాటకం
ఏడ్చే మొహన్ని ఓదార్చి
నలిగిన గుండె ను రిపేర్ చేసేవాడు లేడు
మాటల ముంగురులు ఊరిస్తూ
కన్నీటి గుళికల లేపనాన్ని రాసేవాడు లేడు
ముసుగే చైతన్యమవుతున్న చోట
నిజమైన మానవత కల్పనలేనా?
నవ్వే ముఖాలు నమ్మే వానికి
జీవితం బొమ్మల ఆటలేనా ?

–డా.ఐ.చిదానందం
8801444335

## అక్షర ఏరువాక



ఎండకు భయపడి మూస్కున్న బడి తల్పులు
నేడు అక్షర ఏరువాకై తెరుచుకున్నయ్
ఇన్ని రోజులు బెంగ పడిన తరగతి గదులు
నేడు సీతాకోకల తోటి తబ్బిబ్బవుతున్నయ్
పసిపిల్లల పాదముద్రలు లేక గుండె పగిలిన
గ్రౌండ్ నేడు థౌజండ్ వాట్స్ బల్బులా
వెలిగిపోతుంది
చినుకుతోటి తరువులు చిగురు తొడిగి
పుడమిని మురిపెంగా ముద్దాడుతున్నాయి
పచ్చని ఆకులన్నీ సన్నటి గాలికి ఊగుతూ
బుడ్డలకు స్నేహ హస్తాలను అందిస్తున్నాయి
చెట్ల కొమ్మలు ఊగుతూ తమభాషలో
పిల్లలకు సలాం చేస్తున్నాయి
ఎర్రటెండలో ట్రైనింగ్ లో మంచి ముచ్చట్లు
శెవులేసుకొని చిప్ కు మార్పులు చేసుకొని
జ్ఞాన ధారను లేత మనసు పొరల్లోకి
సెలైన్ లా ఎక్కించడానికి గురువులు
బార్డర్ లో సైనికుల్లా బడిలో అడుగిడారు
శుష్కిస్తున్న బడులను బతికించుకోవడానికి
కాళ్ళకు చక్రాలను కట్టుకొని
నెత్తిన సూర్యున్ని పెట్టుకొని
ఎండ తాపానికి గుక్కెడు గుక్కెడు నీళ్లను తాగి
బడిబాట లో ఏరుకొచ్చిన పిల్లలను
ఏ ప్రయివేటు గద్దలు ఎత్తుకపోతాయని
ఒక్కటే పానమంతా గాబరై గుబులైతాంది
రోజుకో మార్పు పూటకో కూర్పు
పైన సర్కార్ ఒత్తిడి కింద టీచర్లకు చిత్తడి
అడిగిందే అడుగుడూ గీసిందే గీసుడూ
గాడి తప్పిన పాలన మెలిపెడుతున్న వేదన
గియాల పంతుల్లు మస్తు పరేశానైతుండ్రు
నాకైతే కాడి కిందెత్తేసి కాగితాన్ని సర్కార్
శేతుల పెట్టేసి సన్నాసులల్ల కల్వ బుద్ధైతాంది

తాటిపాముల రమేశ్
7981566031

## అత్యుత్తమ పౌరులు



**పల్లవి:**
కూసింది కమ్మగా కోయిలంట
మ్రోగింది ఇమ్ముగా బడి గంట
వీనుల విందేరా కోయిల పాట
అజ్ఞాన అంతమేరా బడి గంట
**చరణం:1**
అమ్మే రా మనకు ఆది గురువు
గురువే రా మనకు కల్పతరువు
బడి అంటేనే మన బ్రతుకు తెరువు
ఆ బడియే చూపును ఆదరువు
**చరణం:2**
బడి అంటే సమతల నెలవురా
బడి అంటే మమతల కొలువురా
బడి అంటే భవిష్యత్తు బాటరా
బడి అంటే విద్వత్తు కోటరా
**చరణం:3**
బడి అంటే అందాల తోటరా
బడి వుంటే ఆనంద ఆటరా
బడి అంటే తేనెల తేటరా
బడి అంటే తుమ్మెదల పాటరా
**చరణం:4**
గురువుల బోధనే అమృతమురా
గురువుల శోధనే సత్యమురా
గురువుల చెంతనే స్వర్గముందిరా
గురువుల చెంత చైతన్య ముందిరా
**చరణం:5**
ప్రభుత్వ బడి నీ కోసముందిరా
ఉత్తమ గురువుల బాసటుందిరా
అన్ని వసతుల అలరారుతుందిరా
డొక్కా సీతమ్మ ఆహార ముందిరా
**చరణం :6**
ఉచిత పుస్తకాలు ఇస్తుందిరా
సమ దుస్తులూ అందిస్తుందిరా
పుస్తకాల సంచి బహు బాగున్నది
పాదరక్షలు ఎంతో నాణ్యమైనవి
**చరణం:7**
రా రమ్మంటుందిరా ప్రభుత్వ బడి
ఒత్తిడి లేని విద్యకే అమ్మ ఒడి
ఉత్తమ విద్యా బోధనే పెట్టుబడి
అత్యుత్తమ పౌరులే మా రాబడి

గుండాల నరేంద్రబాబు
9493235992

## బాల్యం



నన్ను చంకలో ఎత్తుకుని అమ్మ
అమ్మ అలసిపోయినప్పుడు
భుజాలకెత్తుకుని నాన్న
ఇద్దరూ అలసిపోయినప్పుడు
మధ్యలో నేను, ఒకరి వేలు పట్టుకుని :
నడుస్తూ నడుస్తూ నది ఒడ్డున తచ్చాడిన
బుడి బుడి నడకల బాల్యం...
మూడు మునకలు మునిగి
వణుకుతూ ఎండలోకి పరుగెత్తినపుడు
అమ్మ ఒక్కుదుటున లాగి
తన కొత్తచీర కొంగుతో
ఒళ్ళు తుడిచినప్పుడు:
నాన్న విభూతి బొట్టు పెట్టి
చెవిలో ఓంకారం పలికినపుడు:
ముగ్గురమూ ఒక్కరమై ఒక్కో మెట్టు ఎక్కుతూ
గుట్టమీద దేవునిగుడి,
అరచేతిలో తీర్థ ప్రసాదాలు
అందకపోయినా ఎగిరెగిరి మరీ
గుడిగంటలు కొట్టిన అందమైన బాల్యం...
ఆడుతూ పాడుతూ పడుతూ
ఒక్కో మెట్టు దిగివస్తున్నప్పుడు
ఎందుకో...
ఎంతో పెద్దోన్నైపోయిన అనుభూతి :
మధ్యలోకి వచ్చేసరికి
ఒక్కసారిగా నాన్న కనిపించని శూన్యం
అమ్మ వేలు పట్టుకుని
ఒక్కో మెట్టు దిగుతూ ఉంటే
ఆకస్మికంగా అమ్మ కూడా లేని దృశ్యం –
గుట్టమీద బాల్యం మెట్లమీద ఆప్యాయత
కోల్పోయిన వేదన ఆవేదన
చిట్ట చివరి మెట్టుపై ఒంటరై మిగిలిన నేను:
ఇపుడు కోల్పోయిన బాల్యంతో
నిజంగా ఎంతో
పెద్దోన్నైపోయిన బాధ...కానీ...
ఎపుడైనా ఆ నదిని పలకరించినపుడు
కన్నీటిని తుడిచే గలగలల అలలు
గాలిలో అమ్మ కొత్తచీర కొంగు సుగంధం
నాన్న పలికిన ఆ ఓంకారనాదం –
ఇప్పటికీ అక్కడే తచ్చాడుతూ నా బాల్యం,
ఒక అందమైన జ్ఞాపకమై
కనిపించే నా నేను...

– అశోక్ గుంటుక
9908144099

# త్రిపురాసుర సంహారం, చతుర్విధ వర్ణాశ్రమ ధర్మాలు

## శ్రీ మహాభాగవత కథ-40





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

**కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

మయాసురుడి వల్ల ఒకానొక సందర్భంలో మహేశ్వరుడి మహిమాన్వితమైన యశస్సుకు మచ్చకలిగింది. వివరాల్లోకి పోతే.... దేవతల పరాక్రమానికి తట్టుకోలేని రాక్షసులు ఒకడుగు వెనక్కు వేసి, మయుడి చాటున దాక్కున్నారు. దుర్మార్గుడైన మయుడు బలిష్టమైన మూడు పురాలను రాక్షసులకు నిర్మించి ఇవ్వడంతో వారందులో ప్రవేశించి యథేచ్ఛగా తిరుగుతూ లోకాలను ఇబ్బందులకు గురిచేశారు. లోకపాలకులు మహేశ్వరుడి శరణుజొచ్చారు. ఆయన వారికి అభయమిచ్చి ఒక దివ్యబాణాన్ని త్రిపురాలమీద వేశాడు. దాన్నుండి అనేక వేల బాణాలు పుట్టి త్రిపురాలను కప్పివేశాయి. ప్రాణాలు కోల్పోయిన రాక్షసులను మయుడు సిద్ధరసం బావిలో పడేయడంతో వారు బతికి మరింత రెచ్చిపోయారు. అప్పుడు విష్ణుమూర్తి పాడి ఆవు రూపం ధరించి, బ్రహ్మను గోవత్సంగా మార్చి, బావిలోని అమృతాన్ని తాగాడు. రాక్షసులు, వారితో పాటు మయుడు దుఃఖించసాగారు. అప్పుడు శివుడు విడిచిన ఒక బాణం దెబ్బకు త్రిపురాలు కాలిపోయాయి. త్రిపురాసుర సంహారంతో సమస్త ప్రజలు సంతోషించారు. శివుడు కైలాసానికి వెళ్లిపోయాడు.

త్రిపురాసుర సంహార విషయాన్ని ధర్మరాజుకు చెప్పిన నారదుడు, దానికి కొనసాగింపుగా, ఆయన నారాయణుడి ద్వారా బదరీవనంలో విన్నసనాతన ధర్మాన్ని, వర్ణాశ్రమ ధర్మాలను గురించి వివరించాడు. నారదుడు చెప్పిన విషయ సారాంశం: అన్ని వర్ణాలవారికి సత్యం, దయ, ఉపవాసం మొదలైన దీక్షలతో పాటు, సదాచారం, ఓరిమి, మంచి–చెడ్డల తెలివి, సంతృప్తి, మృదు స్వభావం, ప్రాణుల్లో పరమాత్మను దర్శించడం, శ్రీమన్నారయణ స్మరణ లాంటి ముప్పై లక్షణాలు కలిగి వుండాలి. సంస్కారాలకు భంగం కలగకుండా బ్రాహ్మణుడు మంత్రయుక్తంగా కర్మలు చేయాలి. శాస్త్రంలో విధించబడ్డ యజ్ఞాలు చేయడం–చేయించడం లాంటి ఆరు కర్మలు బ్రాహ్మణుడు విధిగా నిర్వహించాలి. అలాగే క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు శాస్త్రం చెప్పిన రీతిలో వారి–వారి ధర్మాలను నెరవేర్చాలి. దొంగతనం, హింస లాంటివి ఎవరికీ తగవు. స్త్రీ తన ధర్మాన్ని, పురుషుడు తన ధర్మాన్ని శాస్త్రం చెప్పిన రీతిలో ఆచరించాలి. సాత్త్విక ధర్మంతో ఎప్పుడూ వంశాచార క్రమంగా తనకు విధించబడ్డ ధర్మాన్ని తప్పక ప్రవర్తించే మానవుడు మెల్లగా స్వభావసిద్ధమైన కర్మాచరణను విడిచి, ముక్తిని పొందుతాడు. పుట్టుకతో మానవుడి కులాన్ని నిర్ణయించాల్సిన అవసరం లేదు. అంతరింద్రియ, బహిరింద్రియ నిగ్రహాదులు మొదలైన లక్షణాల ఆచరణతో గుర్తించాలి.

బ్రహ్మచర్యంలో వున్నవాడు మంచి నడవడితో, మూడు సంధ్యలలో బ్రహ్మ రూప గాయత్రి మంత్రాన్ని జపించాలి. దేవతార్చన చేయాలి. ఇంద్రియా లను వశపర్చుకుని సత్యాన్నే మాట్లాడాలి. ఆత్మస్వరూపం తెలుసుకున్న జీవుడు తానూ ఈశ్వరుడు ఒకటేనని గ్రహించాలి. సత్ప్రవర్తనతో తన ధర్మం నిర్వర్తించిన వాడే ఉత్తమ గృహస్తుడు. బ్రాహ్మణుడు గృహస్తాశ్రమాన్ని స్వీకరించి, గురువుల వద్ద విద్యనభ్యసించి, నియమనిష్టలతో వుం డాలి. అలాగే, వానప్రస్థ జీవనంలో వున్నవారికి కూడా మునులు కొన్ని ధర్మాలను బోధించారు. అవి విధిగా నెరవేర్చాలి. గృహస్థ ధర్మాన్ని వదిలి న తరువాతే వానప్రస్థ ధర్మాన్ని స్వీకరించాలి. దైవయోగం వల్ల వృద్ధాప్యం వచ్చిన తరువాత, అంతా పరమాత్మలో లయం చేయాలి. పరబ్రహ్మంలో లీనం కావాలి. వానప్రస్థ ధర్మాలను ఆచరిస్తూ ఇంకా బతికున్నట్లయితే అన్ని బంధాల నుండి విడివడి సన్న్యసించాలి. ఇక అప్పటి నుండి దేహ మాత్రావిశిష్టుడై జీవించాలి. పరమాత్మలో విశ్వాన్ని చూస్తూ, సత్యాసత్య మైన విశ్వంలో పరబ్రహ్మమైన ఆత్మను చూస్తూ, మృత్యువు సత్యమని తెలుసుకుంటూ, కాలనికై ఎదురు చూస్తూ, పరమహంస తత్త్వాన్ని పొంది జీవబ్రహ్మైక్య భావనతో మెలగాలి.

నారదుడు చెప్పడం కొనసాగిస్తూ చతుర్విధ ఆశ్రమాల ధర్మాలను చెప్పాడిలా: గృహస్థ ధర్మంలో వున్నవాడు చేసే పనులన్నీ వాసుదేవార్పణంగా చేయాలి నారాయణుడి దివ్యమైన అవతార కథలను వినాలి. ధన, ధాన్య నిధులు దైవ సంకల్పం అనుకుని వాటి పట్ల అభిమానం పెంచుకోకూడదు. పంచ యజ్ఞాలు చేసి, అనంతరం పరమాత్మను అర్చించి, జీవుడు బతుకు సదుపాయాన్ని చక్కగా నిర్వర్తించాలి. అతిథి శుశ్రూష చేసి ధర్మమార్గంలో ఈశ్వరుడిని గెలవాలి. అందరినీ సంతృప్తి పరచాలి. ముఖ్యమైన రోజుల్లో ఆయా తిథుల ప్రకారం పుణ్యకాలాలలో జపహోమ స్నాన వ్రతాలను చేయాలి. దేవతలకు, బ్రాహ్మణులకు పూజలు సంతర్పణలు చేయాలి. శ్రాద్ధ కర్మలు విధిగా చేయాలి. కురుక్షేత్రం, ప్రయాగ, కాశీ, రామేశ్వరం లాంటి పుణ్యక్షేత్రాలను దర్శించాలి.

సమస్త లోకాలకు విష్ణువే దైవం. ఇక ఆ విష్ణువుకు దైవం, మూడు వేదాలను చదివిన, సర్వ ప్రాణుల్లోను అచ్యుతుడిని దర్శించిన, ముల్లోకాలను తన పాదధూళితో పవిత్రం చేయగల బ్రాహ్మణుడు. బ్రాహ్మణుడికి సంతోషంగా సంతర్పణ జరిగితే అధికంగా శ్రాద్ధవిధి చేయాల్సిన అవసరం కూడా వుండదు. బ్రాహ్మణులు వారి–వారి కర్మలను మాత్రం యథావిధిగా ఆచరించాలి. ఏ ఆశ్రమంలో చేయాల్సినవి ఆ ఆశ్రమంలో తప్పక చేసి తీరాలి. బ్రహ్మచారి తన ఆశ్రమవిధికి తగిన ఆచారమైన వ్రతాన్ని విడువకూడదు. గృహస్థ ధర్మాన్ని ఆచరించేవారు ప్రతిదినం చేసే పనులు మానాకూడదు. వానప్రస్థుడై తపస్సు చేయాలనుకునేవాడు జనపదంలో నివసించకూడదు. సన్న్యాసికి, అంటే సర్వసంగపరిత్యాగికి స్త్రీ సాంగత్యం పనికిరాదు.

శరీరమే ఒక రథం. దాన్ని నడిపే సారథి బుద్ధి. ఇంద్రియ సమూహం గుర్రాలు. మనస్సు పగ్గం. ప్రాణాలైన పదివాయువులు బండి ఇరుసు. ధర్మ–అధర్మ వర్తనాలు బండి చక్రాలు. చిత్తం పెద్ద మోకు ముడి. శబ్ద స్పర్శ రూపాదికాలు రథం తిరిగే ప్రదేశాలు. 'నేను–నాది' అనే అహంకారంతో కూడిన జీవుడు రథంలో వుండే పురుషుడు. మహనీయమైన ఓంకారం విల్లు. నిర్మలుడైన జీవాత్మ బాణం. శుభాన్ని చేకూర్చే బ్రహ్మం తగిన లక్ష్యం. రాగద్వేషాలు, లోభ–మోహ–మద–మాత్సర్యాదులు బద్ధ శత్రువులు. మానవ శరీరమైన రథాన్ని తన వశంలో వుంచుకోవాలి. రాగద్వేషాది శత్రువులను శ్రీమన్నారాయణుడి అనుగ్రహంతో సంహరించాలి. ఓంకారమనే విల్లులో నిర్మలుడైన జీవుడనే బాణాన్ని ఎక్కుపెట్టి బ్రహ్మమనే లక్ష్యం మీద గురిపెట్టాలి. అహంకార రథంలోని జీవుడు దాన్ని నడిపే ప్రయత్నం మాని, సహజమైన బ్రహ్మానందంలో వుండాలి. అలాంటి భాగ్యం దొరకనప్పుడు జీవుడనే రథికుడిని కర్మమార్గంలో నడిపించి విషయాలనే శత్రువుల మధ్య పడవేస్తాయి. అప్పుడు జీవుడిని సంసారం అనే నూతిలో పడవేస్తారు శత్రువులు.

వేదంలో ప్రవృత్తి మార్గం, నివృత్తి మార్గం అని రెండు విధాలు చెప్పబడింది. ప్రవృత్తి మార్గం వల్ల పునర్జన్మలు కలుగుతే, నివృత్తి మార్గం వల్ల మోక్షం లభిస్తుంది. ప్రవృత్తి కర్మలలో ఇష్టం, పూర్తం అని రెండు మార్గాలున్నాయి. అందులో వున్నవాడు మళ్లీ–మళ్లీ జన్మలను ఎత్తుతుంటాడు. నివృత్తి మార్గంలో వున్నవాడు ఇంద్రియాలను జయించి, ఆత్మ స్వరూపుడై మోక్షాన్ని పొందుతాడు. ప్రవృత్తి, నివృత్తి మార్గాలను ఎవరైతే అర్థం చేసుకోగలరో వారు మోహాన్ని పొందరు. భావాద్వైతం, క్రియాద్వైతం, ద్రవ్యాద్వైతం అని మూడున్నాయి. కార్యకారణాలలో వస్తువు ఒకటే అని తెలిసి, ఏకత్వభావనతో, భేదం లేదని నిశ్చయించడం భావాద్వైతం. మనస్సుతో, వాక్కుతో, శరీరంతో చేసిన కర్మలన్నీ ఫలాల తారతమ్యం ఎంచక పరబ్రహ్మకు అర్పించడం క్రియాద్వైతం. కొడుకులు, మిత్రులు, భార్య మొదలైన జీవులకు, తనకు, దేహానికి లోపల పంచభూతాత్మకత్వంతో అనుభవించేవాడు ఒకడే అనే పరామర్ధ లక్షణంతో, కోరికలు–ద్రవ్యం ఇవి ఒకటే అని భావించడం ద్రవ్యాద్వైతం. ఆత్మతత్త్వానుసంధానం చేసేవాడు ఈ భేదాలను వదులుకోవాలి.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,
రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# బాల మధురిమ రసగుళికలు ఊగుతున్న ఉయ్యాల బాల గేయాలు




బాలలు భాగ్య విధాతలు. కల్మషం లేనటువంటి ఆలోచనలతో ఏ వైపు అడుగులు వేసినా అభినందనీయులు. అలాంటి బాలల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నల్గొండకు చెందిన రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి. బుచ్చిరెడ్డి ఆలోచనలన్నీ బాలల లోకంలో విహరిస్తుం టాయి. బాలల కోసం ఏదైనా చేయాలన్న తపనతో చైతన్యం తేవడానికి బాలసాహి త్య రచనలు చేస్తున్నారు.వారి ఆలోచనల పరంపరలో భాగంగా మన ముందు కదలాడుతుంది ఊగుతున్న ఉయ్యాల బాలగేయ సంపుటి. వందలాది రచనలు చేసిన కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గతంలోనే బాలల కోసం పుస్తకం అచ్చు వేశారు. ఇప్పుడు గేయాలతో ముందుకొచ్చారు. ఊగుతున్న ఉయ్యాల బాలగేయ సంపుటి లో మొదటి గేయం ఉండ్రాలయ్య దండా లయ్యా అంటూ ఆ బొజ్జ గణపయ్యను ప్రార్థిస్తూ ప్రారంభించారు.

**చీమల బతుకు చూడరా/ చూచి నేర్చుకో మానవుడా / రేపటి కోసం పొదుపును చేస్తాయి....** అంటూ స్ఫూర్తి గేయం ద్వారా తెలిపారు.

**అరకనుగట్టి పొలము దున్ని / వడ్లను తెచ్చి నానా పెట్టి / మండేను గట్టి నీరును పోయగా / మూడో రోజుకు మొలకలొచ్చెను....** అంటూ పొలం దున్నడం నుండి వడ్లు ఇంటికి చేరేవరకు వ్యవసాయం అనే గేయంలో బుచ్చిరెడ్డి గారు వివరంగా తెలిపారు.

**అనగనగా ఊరుండే / ఊరు చివరన చెర్వుండే చెరువు గట్టున చెట్టుండే / చెట్టుకొమ్మన గూళ్లుండే** గూటిలోన పక్షుండే.... అంటూ ఐకమత్యం గేయం ద్వారా అందరం కలిసి ఉంటే అపాయం నుంచి ఎలా బయటపడవచ్చొ బుచ్చిరెడ్డి గారు చక్కగా వివరించారు.

ఇలా ఊగుతున్న ఉయ్యాల బాల గేయ సంపుటిలో 52 బాల గేయాలు ఉన్నాయి. ప్రతి గేయం బాలలకు ఆనందాన్ని పంచే విధంగా పెద్దలు చిన్ననాటి ముచ్చట్లన్ని మరోసారి మననం చేసుకు నేలా గేయాలు న్నాయి. ఏది ఏమైనా కోమటిరెడ్డి బుచ్చి రెడ్డి గారి బాల సాహిత్య కృషి అమోఘం. భవిష్యత్తులో మరిన్ని బాలసాహిత్య సంపుటిలు బుచ్చిరెడ్డి కలం నుండి జాలువారాలని ఆశిద్దాం.......

ఉండ్రాళ్ళ రాజేశం
9966946084

# అద్భుతమైన యాత్రా చరిత్ర - వారణాసి




ఆస్వాదించే వారికి ప్రయాణాలు గొప్ప అనుభూతి నిమిగుల్చుతాయి. "కాశీ క్షేత్రంకేవలం ఆధ్యాత్మిక క్షేత్రమే కాదు.. విజ్ఞాన నగరి" అంటూవారణాసి ప్రయాణపు అనుభవాలను, అనుభూతులను పాఠకు లకు అందించారు వినోద్ మామిడాల. ఫెమినిస్ట్ గా వీరికి ఇంతకుముందే గుర్తింపు నిచ్చిన పుస్తకం "ఆమె". కాశీప్రయాణం అనగానేజీవిత చరమాంకం లోచేసేయాత్రగాభావిస్తారందరు..కానీరచయితకాశీయాత్రా సంకల్పంఅతడివిభిన్నఆలోచనదృక్పథానికిఅద్దంపడుతుంది .వీరు వృత్తిరీత్యా జర్నలిస్టావడం వలన అనేక అంశాలను లోతుగా తెలుసుకుంటూ.. అవసర మైన చోటచారిత్రక, సాంస్కృతిక విశేషాలను అందిం చా రు. కాశీయాత్ర విశేషాలను ఇప్పటికే ఎంతో మంది రచయితలు గ్రంథస్తం చేశారు కానీ, ఈ పాతికేళ్ల జర్నలిస్టు అంతరంగ, ఆలోచనా విధానాలు కథనరీతిలో మనల్ని ఆకట్టుకుంటాయి. పవిత్ర గంగా నదిని తాకే సూర్య కిరణాలు, ఆధ్యాత్మిక పరి మళాలతో ముందుకు సాగే పడవ ప్రయాణాలు, కాశీ ఘాట్ల సుందర దృశ్యాలు మనసుకు హాయి గొలుపుతాయి.

నమస్తే కాశీ.. అంటూ మొదలెట్టిన ప్రయాణంలోని మొదటి ఘట్టంబస చేయడం. కొత్త ప్రాంతంలోని భాష మరియు వీధి పేర్లు, హోటల్స్, వాటి అద్దె, దుకాణాలు ఆయా పరిసరాల వివరాలు తెలుసుకోగలుగుతాం. ఆధ్యాత్మిక శోభతో నిత్యం వెలుగుతూ ఉండే వారణాసిలో దక్షిణం నుంచి ఉత్తరానికి ప్రవహించే గంగానది లో మిలమిలామెరిసే సూర్య కిరణాలకు మంత్రముగ్ధులమవుతాం. పడవ నడిపే తమిళుడి ద్వారా గంగానది ఘాట్ ల గురించి మరియు ప్రాచుర్యంలో ఉన్న పురాణ కథలు ఆసక్తినికలిగిస్తాయి. కాశీయాత్రికు లనుభక్తి పారవశ్యులను చేసే గంగా హారతి వెలుగులు మనసుకు హాయి గొలుపుతాయి. మహాస్మశానంగా పేరొం దిన మణికర్ణికా ఘాట్లో, మృతదేహాలకు దక్కే గౌరవానికి ఆశ్చర్యపొందుతాము. విశ్వనాథగల్లీలోని దుకాణాలు అను నిత్యం యాత్రికులతోకిటకిట లాడుతుం టా యం టారు. ఆకలికి చోటులేని కాశీలోచిన్న చిన్న గల్లీలు, ఎత్తయిన భవనాల మధ్యలో అతి కష్టం మీద అన్నపూర్ణ దర్శనం,దండపాణి స్వామి దర్శనాల గూర్చి వివరిస్తాడు. శ్రీ విశ్వ నాథ అన్నపూర్ణ సేవా సమితి వారి సత్రం కేవలం తెలుగు వారికి మాత్రమే అని తెలియ జెపుతాడు. ఖగోళ పరిశోధన శాల మాన్ మందిరం ప్యాలెస్, వారణాసి చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించే వర్చువల్ మ్యూజి యం, అనుకోకుండా ఎదురైన టూరిస్ట్ మనోగతాన్ని చిన్న ఇంటర్వ్యూ ద్వారా తెలుసుకుంటాం.

సకల విద్యా రాజధాని వారణాసి లోని బనారస్ హిందూ యూనివర్సిటీ ప్రత్యేకతలు, పట్టు వస్త్రానికి పెట్టింది పేరైన వారణాసి లోని"సిల్క్ విలేజ్ ఆఫ్ బనారస్"గా పేరొందిన' సరాయ్ మోహన' గ్రామం. ఇక్కడి చేనేత కార్మికుల జీవన విధానం, శ్రమదోపిడి ఆశ్చర్యానికి గురిచేస్తాయి. సారనాథ్ మ్యూజియం, బోధి వృక్షం, బుద్ధ మహాపరినిర్వాన స్థలం వంటిస్మా రక చిహ్నాలు మనల్నిచరిత్రలోకి లాక్కెళ్తాయి. వారణాసి నుండే స్వాతంత్ర ఉద్యమంలో అడుగుపెట్టిన చంద్రశేఖర్ ఆజాద్, భారతీయ యాత్ర కథనాల పితామహుడు "రాహుల్ సాంకృత్యాయన్"గొప్పతనం గురించి తెలియ చెబుతాడు. వారణాసిలో మట్టి పాత్రల్లో చాయి తాగుతూ, స్ట్రీట్ ఫుడ్ ఆస్వాదిస్తూ.. కాశీ వీధుల్లోని రకరకాల వాసనలు, సువాసనల వెంట పరిగెడ్తాము. విశ్వనాథుని గల్లీల్లో అనేకఆలయా లు, వీధికి ఇరువైపులా అనేక దుకాణాల సముదాయాల్లో రుద్రాక్షలు, వెరైటీ పూజా సామాగ్రి ఆసక్తిని కలిగి స్తాయి. ప్రతి దృశ్యాన్ని కెమెరా కన్నుల్లో బంధించి పాఠకులకు అందించారు. వారణాసిలోని మంచి మనసుల మనోగతాన్ని సందర్భోచితంగా ప్రస్తావిస్తారు. హిందూ,బౌద్ధ,జైనమతాలుపరిఢవిల్లిన వారణాసి యాత్రా కథనం తప్పక చదవదగినది. చక్కటి ముఖచిత్రంతో, పాలపిట్ట పబ్లికేషన్స్ ద్వారా వెలువడిన ఈ పుస్తకం వెల:160/-, పుస్తకాలకొరకు సంప్రదించవలసిన అడ్రస్: వినోద్ మామిడాల, 1–8–1, బ్లాక్ 6, %ఖీ3, వీ×+%2 క్వాటర్స్, న్యూ పార్క్, %ఝూాఎదీ%, బాగ్ లింగంపల్లి , హైదరాబాద్ 500044, సెల్ నెంబర్: 9848216291

## పుస్తకాల తోటలో (43) డా: అమ్మిన @ 77298 83223




తెలుగు బాల సాహిత్యం అంతా యుక్తులు, నీతులు, విజ్ఞాన వినోదాల మయంగా ఉంటుంది, పూర్వపు సాహి త్యం బాల సాహిత్యం అంతా మౌఖిక మే. ఒక తరం నుంచి మరో తరానికి మౌఖిక సాహిత్యం చేరవేసే నాటి కాలపు వారధులు అమ్మమ్మ, నాయ నమ్మ, తాతయ్యలే..!అప్పుడప్పుడు అమ్మానాన్నలు కూడా..!! ఈ మౌఖిక బాల సాహిత్యంలో ఎక్కువగా అద్భుత కల్పనలు అద్భుత రస ప్రధానంగా చెప్పబడతాయి, అయినా వాటిలో అనేక అనుభవాలు సత్యాలు దాగి ఉంటాయి అటువంటి అమూల్యమైన నిధిని పదు లపరిచి రాబోయే తరాలకు పెంచాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది నిజామాబాద్కు చెందిన "తొగర్ల సురేష్" అనే రచయిత ఆ మహత్తరమైన బాధ్యత భుజాన వేసుకొని పూర్తి చేశారు, ఆయన వృత్తిరీత్యా పోలీసు శాఖలో పనిచేస్తున్న, ప్రవృత్తిగా రచనా రంగంలో రాణిస్తున్నారు. చదువుకోవాల్సిన సమయంలో చదువుకోకుండా కాలం వృథా చేస్తే పెద్దయ్యాక ఎలా అవమానాలు కష్టాలు పడాలో వివరంగా చెబుతూ నవ్వులు పూయించిన కథ "సోగ్గాడి కథ", నాన్నమ్మ తన మనవరాళ్లను నిద్రపుచ్చడానికి "కోడి కథ"ను ఎంత చమత్కారంగా చెప్పిందో తెలియాలి అంటే ఆ కథను తప్పకుండా చదివి తీరాలి, అలాగే అమ్మమ్మ తన మనవళ్ల మనవరాళ్లకు చెప్పిన చక్కని యుక్తి దాయక కథ "చేతులు ఎటు పోయినా యి?", చక్కని కథను ప్రారంభించి అందులోనే లయాత్మకమైన పాటను చేర్చి పాటలో సైతం అనుబంధం విలువ ఆవిష్కరించిన ఎంచక్కని గేయ కథ ఇది. కృషి పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు అని చాటి చెప్పిన ఎంతో మంచి కథ "దేవకన్య" దీనిలో విలువైన పురాణ పాత్రలను సైతం పరిచయం చేయడం అభినందనీయం, మనిషి అమా యకత్వంతో ఉన్న, పెద్దలు చెప్పినట్టు చేస్తే మేలు కలుగుతుంది అనే గొప్ప నీతిని చెప్పిన విలువైన కథ "గడుగ్గాయి" మనవడు అమాయకత్వంతో నాయన మ్మ చెప్పిన మాట తప్పక పాటించడం వల్ల చివరికి ఆదేశ రాజు నుంచి ఎలా ధనం బహుమతులుగా అందుకున్నాడు చివరికి ఎలా సుఖపడ్డాడో మనకు తెలియాలి అంటే ఈ "గడుగ్గాయి" కథ విధిగా చదివితేగాని తెలియదు, జంతుప్రేమను చాటు తూ జీవ కారుణ్య విలువలను అందరికీ పరిచ యం చేస్తూ రాసిన కథ "చిట్టి కుందేలు" బ్యాంకు మేనేజర్ కుట్టిల బుద్ధితో కోరిన కోరికను పాప ఎలా తిరస్కరించి బుద్ధి చెప్పిందో ఈ కథ ద్వారా కూలంకషంగా తెలుసుకోవచ్చు. శివకుమారుడి ధైర్య సాహసాలను ఆవిష్కరిస్తూ సాగిన జానపద ఆసక్తిదాయక గాథ "సాహస వీరుడు" యువరాణి తన ఏకైక కొడుకుతో అటవీ మార్గంలో పయనిస్తుండగా కుట్రతో అడవి దొంగలు వారిని అడ్డగించటం వారిని అడవి మనుషులు ఎదుర్కొని తిరిగి వారిని విడిపించి ఎలా రక్షించారు? తెలియాలి అంటే "పాడుబడిన కోనేరు" కథ చదివి తీరాల్సిందే. ఈ పుస్తకంలో కేవలం కథలు మాత్రమే కాక అక్కడక్కడ చిన్నారులకు అవసరమైన గేయాలు కూడా అందించబడ్డాయి, కథలు అన్నీ ఆసాంతం అలరిస్తూ చదివింపజేస్తాయి, కథా గేయాల సమ్మేళనంగా సాగే ఈ పుస్తకం అన్ని విధాల ఆచరణీయంగా ఉంది, ఆపాత మధురమైన బాలసాహిత్యాన్ని ఈతరం వారికి మరోమారు గుర్తు చేసిన రచయిత తొగర్ల సురేష్ గారు అభినందనీయులు. అమ్మమ్మ చెప్పిన కమ్మని కథలు, పేజీలు:49, వెల:80/– రూ, ప్రతులకు: రచయిత, సెల్:9948579588.

## బక్రి చెప్యాల బాదుషాలు బడి పిల్లల కథలు




కథలంటే పిల్లలు చెవి కోసుకుంటారు. కథలను వినడానికి ఉత్సాహం చూపుతారు. మరి అలాంటి కథలను పిల్లలే రాస్తే ఎంత బాగుంటుంది. పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని బాల రచయితలుగా కవులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయం. చదువుతోపాటు బాలలకు సంస్కారం అలవాడాలి అంటే తప్పనిసరిగా సాహిత్యాన్ని అభ్యసించడం తప్ప మరో సాధనము లేదు. తమ చుట్టూ జరుగుతున్న సంఘటనలు తమ సమాజంలో గమనించిన విషయాలు గురువులు బోధించే మంచి మంచి నీతి కథలు వారిని ఆలోచింపజేస్తాయి. గురువులు ప్రోత్సహిస్తే వారు కలం పట్టి వారి అనుభవాలను అనుభూతులను కథలుగా రాస్తారు .రాసిన వాటిని పుస్తక రూపంలో చూసుకోవడం పిల్లలకు ఒక గొప్ప మధురమైన అనుభూతి. కథలు చెప్పి వారి చేత చెప్పించి, సొంతంగా కథలు రాయించే ప్రయత్నము చేశారు కవి గాయకులు ఉత్తమ ఉపాధ్యాయులు, తెలుగు పండితులు వరకోలు లక్ష్మయ్య గారు.సిద్ధిపేట జిల్లా బక్రిచెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలూ చక్కటి కథలను రాశారు. కథలను అన్నింటినీ కలిపి ఒక సంకలనంగా తేవాలని మార్గదర్శకులు తెలుగు భాషోపాధ్యాయులు వర్కోలు లక్ష్మయ్య గారు ఒక ప్రయత్నము చేశారు. తాను సంపాదకులుగా వ్యవహరించి చక్కటి పేరు తో కథల సంకలనాన్ని తీసుకొచ్చారు. పిల్లలకు సాహితీ సృజనను ప్రోత్సహిస్తున్న సంపాదకులుగా వ్యవహరించిన వరకూ లక్ష్మీ గారు గలంతో కలంతో విద్యార్థులను ఎందరినో బాల కవులుగా తీర్చిదిద్దార నడంలో ఎంత మాత్రం సందేహం లేదు. చెట్లను నరకడం ద్వారా గాలి నీడ నీరు ప్రకృతికిచెడు జరుగుతుందని చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటే ఏం లాభం అని చెట్లు నరికిన చోటల్లా చిన్న మొక్కలను తెచ్చి నాటాలి అని ప్రజలు తెలుసుకోవా లని పశ్చాత్తాపాన్ని మించినది ఏదీ లేదని "పశ్చాత్తాపం" కథలో నరసయ్య పాత్ర ద్వారా సాయిచరణ్ మంచి కథను అందించాడు. ఈ సందర్భంగా అభినందనలు.

ఓర్వ లేని తనం తో ఇతరులకు నష్టం కలిగిస్తే అంతకంటే ఎక్కువ నష్టం మనకే కలుగుతుంది అనే కథను అమూల్య "ఓర్వలేని తనం" కథలో చాలా చక్కగా వివరించింది. నేటి కాలపు విద్యార్థులకు .సరిపడాల్సినటువంటి కథ చాలా బాగుంది.

డబ్బులు ఈరోజు కాకపోతే రేపైనా సంపాదించుకోవచ్చు .కానీ విలువైన చదువును దూరం చేసుకోవద్దు అనే హితబోధను" స్నేహం గొప్పదనం " కథలో కీర్తన వివరించిన తీరు అద్భుతంగా ఉందిమగ పిల్లలతో సమానంగా తల్లిదండ్రులు ఆడపిల్లలను పెంచాలి. విద్యాబుద్ధులు అందించాలి. అంతేకానీ ఆడపిల్ల అని చిన్న చూపు చూడకూడదనే మంచి సందేశాన్ని "ఆడపిల్ల కథ"లో లోహిత తెలియ చెప్పే ప్రయత్నం చేసింది. చిన్నారికి అభినందనలు

పెద్దలకు సాయం చేయాలన్న ఆలోచన పిల్లలకు రావాలి అని వృద్ధాప్యంలో వారికి చేయూతనివ్వాలని ఎవరూ లేని వృద్ధులకు ఆసరవ్వాలనే నీతిని "తాతకు సాయమనే" కథలో ప్రసన్న చాలా చక్కగా వివరించింది.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి కథ చాలా చక్కటి నీతిని కలిగి ఉందన్నది అక్షరసత్యం. నేటి కాలపు మనుషులకు తగ్గట్టుగా చక్కటి కథలను రాసే ప్రయత్నం చేశారు విద్యార్థులు. ఇందులో మొత్తం కథలు 40 .ప్రతిది ఒక సందేశాన్ని అందించినవే. 31 మంది విద్యార్థులు ఈ కథలను రాయడం జరిగింది. ఈ కథలన్నీ కూడా వివిధ పత్రికలలో ప్రచురితమైనవే. పుస్తకం ముఖ చిత్రం అడవి జంతువులతో ఆకర్షణీయంగా ఇంద్రధనస్సుతో చక్కగా తీర్చిదిద్దబడింది. ఎంతో ఆకర్షణీయంగా ఉంది.పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 64. పుస్తకం ధర 80 రూపాయలు

ఇలాంటి కథలు విద్యార్థుల కలం నుండి జాలు వారాలని కోరుకుంటూ విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం .

పుస్తక ప్రతులకు: వర్కోలు లక్ష్మయ్య , ప్రియదర్శిని నగర్ , సిద్దిపేట చరవాణి: 9704865816

**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్**

సూర్య
విజయవాడ
సోమవారం
16 జూన్ 2025


# బిజినెస్

## డాక్టర్ కమలాకర్ కు బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ 2025

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
ఆరోగ్య పరిరక్షణలో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టర్లను వారి సేవలను గుర్తించి అవార్డ్స్ ప్రకటించారు. ఇందులో భాగంగా రాందేవ రావ్ ఆసుపత్రి నుండి ఐదు విభాగాలలో డాక్టర్లను వారి సేవలను గుర్తించడం జరిగింది. ఈ విషయం తెలియజేయడానికి హర్షం వ్యక్తం చేశారు. రాందేవ్ రావ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కరుణాకర్ కరంచెట్టి 52 సంవత్సరాల వైద్య రంగంలో, దేశ రక్షణలోనూ పనిచేశారు. అందువలన ఈ అవార్డుకు ఎంపిక చేయడం హర్షనీయం. రాందేవ్ రావ్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర డాక్టర్ కరుణాకర్ పోషించారు. కరుణాకర్ కు హాస్పిటల్ యాజమాన్యం శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు. రాందేవ్ రావు హాస్పటల్ లో మరో మహెూన్నతమైన వ్యక్తి ప్రొఫెసర్ డాక్టర్ కే ఛాయాదేవి ( గైనకాలజిస్ట్ ) హెచ్ ఓ డి నీ ఈ అవార్డుకు ఎంపిక చేయడం నిజంగా అత్యంత సంతోషాన్ని కలిగిస్తుంది. మొత్తం తన సర్వీసులో ఒక లక్ష యాభై వేలకు పైగా గైనిక్ ప్రసూతి ఆపరేషన్ చేసి, ఇప్పుడు మోనోపాసాలతో వచ్చే సమస్యల మీద ప్రతి శుక్రవారం ఉచిత మోనోపాస్ క్లినిక్ ను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా సర్వైకల్ క్యాన్సర్ అని మహమ్మారి మీద యుద్ధం ప్రకటించి, ఫ్రీ వ్యాక్సినేషన్ హెచ్ పి వి కోర్ టెస్టింగ్ మరియు రొమ్ము క్యాన్సర్ మీద అవగాహన ట్రీట్మెంట్ చేస్తున్నారు. అటూ కుటుంబ పాలనను వృత్తిని సమానంగా చేస్తున్నారు. ఈ అవార్డు డాక్టర్ ఛాయాదేవి మేడంకు రావడం అత్యంత గర్వకారణం. అన్ని అమ్ములు అయినా డాక్టర్ రవికుమార్ సుంకర ( జనరల్ లాప్రోస్కోప్ సర్జన్ ) డాక్టర్ రాజేష్ సుంకర ( ఆర్తో అండ్ జెయింట్ రిప్లేస్మెంట్ సర్జన్ ) లకు సుమన్ టీవీ అవార్డు వచ్చినందుకు యాజమాన్యం అవసరం వ్యక్తం చేశారు. డాక్టర్ సూర్య కళ ( జనరల్ ఫిజీషియన్ మరియు డయాబెటిక్ ) కు ఈ అవార్డు ఇచ్చినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులు అందుకున్న అందరు డాక్టర్లకు విక్రమ్ రాందేవ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపినట్టు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు తెలిపారు.



## రెనాలిక్స్ ఏఐ ఆధారిత స్మార్ట్ హిమోడయాలసిస్ మెషీన్



ముంబై : మూత్రపిండ సంరక్షణలో అగ్రగామి సాంకేతిక ఆవిష్కరణ సంస్థ అయిన రెనాలిక్స్ హెల్త్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రియల్-టైమ్ రిమోట్ మానిటరింగ్, క్లినికల్ కనెక్టివిటీ సౌకర్యంతో ప్రపంచంలోనే మొట్టమొదటి, పూర్తిగా స్వదేశీ, ఏఐ మరియు క్లౌడ్-ఆధారిత స్మార్ట్ హిమోడయాలసిస్ మెషీన్ రెనాలిక్స్ ఆర్ ఎక్స్ ఇ 21ని విడుదల చేసింది. రూ. 6.70 లక్షల నుండి ప్రారంభమయ్యే దీని ధర, దిగుమతి చేసుకున్న యంత్రాల కంటే చాలా తక్కువ. సెమీ-అర్బన్ మరియు గ్రామీణ ప్రాంతాలలో మూత్రపిండ సంరక్షణలో డిమాండ్-సరఫరా అంతరాన్ని రెనాలిక్స్ - ఆర్ ఎక్స్ ఇ 21 తగ్గించనుంది.

భారతదేశంలో పూర్తిగా రూపొందించి, తయారు చేయబడిన రెనాలిక్స్ - ఆర్ ఎక్స్ ఇ 21, క్లౌడ్-ఆధారిత టెలినెఫ్రాలజీ ప్లాట్‌ఫామ్‌లతో సహా తాజా సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని, కిడ్నీ రోగులు, ఎండ్-స్టేజ్ మూత్రపిండ వ్యాధి రోగులకు, ముఖ్యంగా కార్డియోవాస్కులర్, పల్మనరీ , తీవ్రమైన మూత్రపిండాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి నాణ్యమైన సంరక్షణను అందిస్తుంది.

ఆర్ ఎక్స్ ఇ 21 విడుదల గురించి రెనాలిక్స్ హెల్త్ సిస్టమ్స్ వ్యవస్థాపకుడు %ు% డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ వాసుదేవరావు మాట్లాడుతూ, "మా అత్యాధునిక హిమోడయాలసిస్ యంత్రం డయాలసిస్ సౌకర్యాన్ని సరసమైనదిగా చేయటం తో పాటుగా మూత్రపిండ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. డయాలసిస్ సేవలను రోగుల ఇళ్లకు దగ్గరగా తీసుకురావడం ద్వారా, పెరుగుతున్న దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి భారాన్ని మరియు ఈఎస్ ఆర్ డిరోగుల సమస్యలను పరిష్కరించడంలో ఆర్ ఎక్స్ ఇ 21సహాయపడుతుంది. దిగుమతి చేసుకున్న యంత్రాలతో పోలిస్తే ఆర్ ఎక్స్ ఇ 21 యొక్క మొత్తం యాజమాన్య వ్యయాన్ని 40% తగ్గించడానికి మేము ప్రణాళికలు చేస్తున్నాము. 'మేక్ ఇన్ ఇండియా మేక్ ఫర్ ది వరల్డ్' అనే ప్రభుత్వ లక్ష్యంకు అనుగుణంగా, మేము మా ఆర్ ఎక్స్ ఇ 21 ను వివిధ దేశాలకు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.." అని అన్నారు.

### టాటా అసెట్ మేనేజ్‌మెంట్ ఆల్-ఇన్-వన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్

యూజర్లు తమ ఆర్థిక ప్రపంచ సమగ్ర ముఖచిత్రాన్ని ఒకే చోట చూసుకునే వీలు కల్పించే లక్ష్యంతో టాటా అసెట్ మేనేజ్‌మెంట్ సరికొత్త యాప్‌ను ఆవిష్కరించింది. ఈ తరహా యాప్‌లలో ఇదే మొట్టమొదటిది. ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంగా తీర్చిదిద్దిన ఈ యాప్ సరళంగా, స్మార్ట్‌గా, వ్యక్తిగతీకరించుకునే విధంగా ఉ ంటుంది. "వన్ యాప్. వన్ వ్యూ. ఇన్ఫినిట్ ఆపర్చ్యూనిటీస్"



అనే బ్రాండ్ ప్లాట్‌ఫాం కింద ఇది రూపొందించబడింది. పెట్టుబడుల ప్రక్రియను మరింత సరళంగా, స్మార్ట్‌గా, అందరికీ అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దే దిశగా ఈ మొబైల్ యాప్ ఆవిష్కరణ ఒక కీలక ముందడుగులాంటిది. బ్రాండ్ ఇచ్చే "వన్ యాప్. వన్ వ్యూ. ఇన్ఫినిట్ ఆపర్చ్యూనిటీస్" హామీతో, నేర్చుకోవడం, పెట్టుబడులు పెట్టడం నుంచి తమ ఆర్థిక లక్ష్యాలన్నింటినీ ఒకే చోట ట్రాక్ చేసుకునే వరకు ఇన్వెస్టర్లకు అవసరమైనవన్నీ ఈ యాప్ అందిస్తుంది. "వన్ యాప్. వన్ వ్యూ. ఇన్ఫినిట్ ఆపర్చ్యూనిటీస్ అనేది కేవలం ఒక ట్యాగ్‌లైన్ కాదుబీ మేము అందించే సేవలకు పునాదిలాంటిది. ఒకే వేదికలో తమ ఫైనాన్షియల్ అసెట్స్‌పై మరింత స్పష్టత, నియంత్రణను ఇచ్చే ఇంటెలిజెంట్ ప్లాట్‌ఫాంను నేటి ఇన్వెస్టర్లు కోరుకుంటున్నారు. యూజర్లు ఆత్మవిశ్వాసంతో ఇన్వెస్ట్ చేసేలా నిరాటంకమైన ట్రాకింగ్, వన్ వ్యూ పోర్ట్‌ఫోలియో, వ్యక్తిగతీకరించిన అనుభూతి, ఇలా అన్నింటినీ ఒకే చోట అందిస్తుంది ఈ యాప్. కొత్త ఆవిష్కరణలపై మాకున్న నిబద్ధతను ఇది ప్రతిఫలిస్తుంది. అదే సమయంలో మరింత సరళంగా, స్మార్ట్‌గా, అందరూ ఆచరించగలిగే విధంగా సంపద సృష్టికి దోహదపడుతుంది" అని టాటా అసెట్ మేనేజ్‌మెంట్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ అండ్ డిజిటల్ ఆఫీసర్ హేమంత్ కుమార్ తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా

మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఇక అందులోనూ మన దేశంలో గోల్డ్‌కి మరింత పాపులారిటీ ఎక్కువ. అయితే ఈ మధ్య కాలంలో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఓ సారి లక్ష దాటి షాక్ ఇచ్చిన పసిడి ధరలు ఆ తర్వాత తగ్గుతూ వచ్చింది. కానీ మరోసారి నిన్న భారీగా రేట్లు పెరిగి మరోసారి లక్ష దాటింది. దీంతో సామాన్య ప్రజలు నిరాశకు గురైతున్నారు. అయితే ఈ రోజు బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,200 ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,01,680 గా ఉంది. ఇక అటు వెండి ధర కిలో రూ. 1,20,100కు చేరుకుంది.

**బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతంటే:** 22 క్యారెట్ల బంగారం ధర - రూ.93,200,24 క్యారెట్ల బంగారం ధర - రూ.1,01,680.బంగారం ధర విజయవాడలో ఎంతంటే: 22 క్యారెట్ల బంగారం ధర - రూ.93,200
24 క్యారెట్ల బంగారం ధర - రూ.1,01,680

## దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈవీ ఎంజి



భారతదేశం, 2025: భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈవీ అయిన ఎంజి విండ్సర్ కేవలం ఎనిమిది నెలల స్వల్ప వ్యవధిలో 27,000లి అమ్మకాల మైలురాయిని అధిగమించిందని జె ఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఈరోజు ప్రకటించింది. ప్రారంభించినప్పటి నుండి స్థిరమైన కేటగిరీ లీడర్‌గా ఉన్న ఎంజి విండ్సర్ దేశవ్యాప్తంగా బలమైన అమ్మకాల ఊపును ప్రదర్శిస్తూ, దాని మార్కెట్ నాయకత్వాన్ని బలోపేతం చేసింది. ఇటీవల ప్రవేశపెట్టబడిన విండ్సర్ ఈవీ పిఆర్ ఓ , పెద్ద బ్యాటరీ మరియు ఇతర కొత్త టెక్ మరియు భద్రతా లక్షణాలతో, మే 2025లో ప్రారంభించిన 24 గంటల్లోనే రికార్డు స్థాయి-ులో 8,000 బుకింగ్‌లను సాధించింది.

మెట్రోలతో పాటు, ఈ తెలివైన సియువి కి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుండి కూడా బలమైన డిమాండ్ ఉంది, నాన్-మెట్రోలు దాని మొత్తం అమ్మకాలలో దాదాపు 48% ఉ న్నాయి. ఎంజి విండ్సర్ భారతీయ ఈవీ మార్కెట్‌ను తుఫానుగా తీసుకుంది, విస్తృత డిమాండ్‌ను సంగ్రహించింది మరియు పరిశ్రమలో గేమ్-ఛేంజర్‌గా దాని స్థానాన్ని పటిష్టం చేసింది. అదనంగా, ఎంజి విండ్సర్ 30 కి పైగా అవార్డులతో గుర్తింపు పొందింది, వీటిలో ఐకొటి ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రీన్ కార్ అవార్డు 2025 కూడా ఉంది.

భారతదేశపు మొట్టమొదటి తెలివైన సియువి అయినఎంజి విండ్సర్,ఈవీ విభాగాన్ని తిరగరాసింది మరియు ఆటోమోటివ్ పరిశ్రమలో ఆధునిక అద్భుతంగా ఉ ద్భవించింది, సౌకర్యం, శైలి మరియు సాంకేతికత యొక్క మిశ్రమ సారాన్ని సంగ్రహించింది. రూ 9.99లక్షల ం రూ 3.9/కిలో మీటర్లు %ం%ం ప్రారంభ %డీఝఋ% ధరతో అందించబడిన ఈ సియువి సెడాన్ యొక్క విస్తృతి మరియు ఎస్ యువి బహుముఖ ప్రజ్ఞను మిళితం చేస్తుంది. ఎంజి విండ్సర్ 100 కెవి శక్తిని మరియు 200 ఎన్ ఎం టార్క్‌ను అందిస్తుంది.

ఎంజి విండ్సర్ సాంప్రదాయ సెగ్మెంటేషన్ భావనను అధిగమించే ఫ్యూచరిస్టిక్ 'ఏరోగ్లైడ్' డిజైన్‌ను కలిగి ఉంది. లోపల, కారు 135 డిగ్రీల వరకు వాలుగా ఉండే 'ఏరో లాంజ్' సీట్లను కలిగి ఉన్న వ్యాపార-తరగతి సౌకర్యంతో అందించబడుతుంది, ఇది అత్యంత సౌకర్యాన్ని అందిస్తుంది. అదనంగా, సెంటర్ కన్సోల్‌లోని భారీ 15.6" గ్రాండ్‌వ్యూ టచ్ డిస్ప్లే ఒక స్పష్టమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

## గిరిసీమల్లో సిగ్నిఫై 'హర్ గావ్ రోషన్' వెలుగులు




లైటింగ్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న సిగ్నిఫై తన ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత హర్ గావ్ రోషన్ ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లాలోని 230 గ్రామాలకు వెలుగులు తీసుకువచ్చింది. మార్పుకు దోహదపడే ఈ ప్రాజెక్ట్ 17,766 కుటుంబాలకు స్థిరమైన లైటింగ్ పరిష్కారాలను అందించింది. ఈ మొత్తం 78,200 కన్నా ఎక్కువ మంది జీవితాలకు సానుకూలమైన ప్రభావాన్ని తీసుకువచ్చింది.

ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా శ్యామ్ ప్రసాద్, ఐఏఎస్ (జిల్లా కలెక్టర్, పార్వతీపురం మన్యం), సిగ్నిఫై, పథకాన్ని అమలు చేసే భాగస్వామి జన కల్యాణ సమాఖ్య కు చెందిన సీనియరు అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. అట్టడుగు వర్గాలకు సంక్షేమానికి పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ జన కల్యాణ సమాఖ్య భాగస్వామ్యంతో ళినిర్వహించిన ప్రాజెక్ట్ అమలులో, బహిరంగ లైటింగ్ పరిష్కారాలు ఉత్తమంగా అందుతున్నాయని, సరిగ్గా నిర్వహించబడుతున్నాయని నిర్ధారించుకునేందుకు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ఉంది. స్థానిక సముదాయ సభ్యులకు లైటింగ్ వ్యవస్థల ప్రాథమిక నిర్వహణలో శిక్షణ ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక ప్రభావానికి స్థిరమైన నమూనాను సృష్టించింది.

గ్రేటర్ ఇండియాలోని మార్కెటింగ్, స్ట్రాటజీ, గవర్నమెంట్ అఫైర్స్ %ు%కార్పరేట్ సామాజిక బాధ్యత విభాగం- సిగ్నిఫై హెడ్ నిఖిల్ గుప్తా మాట్లాడుతూ, "విశ్వసనీయమైన లైటింగ్‌కు అందుబాటు అనేది అభివృద్ధికి ఒక మూలస్తంభం - ఇది వ్యక్తులను శక్తివంతం చేస్తుంది, సంఘాలను బలోపేతం చేస్తూ పురోగతికి కారణమవుతుంది. హర్ గావ్ రోషన్‌తో, మా లక్ష్యం మౌలిక సదుపాయాలకు మించి ఉ ంటుందిబీ మేము సురక్షితమైన వాతావరణాలు, మెరుగైన అభ్యాస ఫలితాలను, ఆర్థిక అవకాశాలను కల్పిస్తున్నాము. ప్రతి సంస్థాపన స్థిరత్వం, సామాజిక ప్రభావం పట్ల మా శాశ్వత నిబద్ధత, ప్రకాశవంతమైన జీవితాలను మరియు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి కాంతి పరివర్తన శక్తిపై మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది" అని వివరించారు.

## మారుతి సుజుకి ఆల్-న్యూ డిజైర్ లాంచ్




న్యూ ఢిల్లీ : భారతదేశ ప్రయాణీకుల వాహన మార్కెట్ లీడర్ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్‌కు గౌరవనీయ రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఆల్-న్యూ డిజైర్ ఇన్ భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ కోసం సమగ్ర 5-స్టార్ రేటింగ్‌ను అందించారు. 5-స్టార్ భారత్ భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ రేటింగ్‌తో, ఆల్-న్యూ డిజైర్ ఈ గుర్తింపు పొందిన భారతదేశంలో మొట్టమొదటి సెడాన్‌గా అవతరించింది. భారత్ భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ కింద పరీక్షించబడిన మరో మోడల్, న్యూ ఏజ్ బాలెనో అద్భుతమైన 4-స్టార్ రేటింగ్‌ను సాధించింది.

అదనంగా, భద్రత పట్ల తన నిబద్ధతను ప్రదర్శిస్తూ, మారుతి సుజుకి ఈ సంవత్సరం నాటికి, కంపెనీ విక్రయించే అన్ని ప్రయాణీకుల వాహనాలలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను అమర్చనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం, కంపెనీ వివిధ వేరియంట్లలో ప్రామాణిక ఫీచర్‌గా 6 ఎయిర్‌బ్యాగ్‌లతో 10 మోడళ్ల విస్తృత పోర్ట్‌ఫోలియోను అందిస్తోంది. ఈ మోడల్‌లు ఆల్టో కె10, సెలెరియో, వ్యాగన్‌ఆర్, ఈకో, స్విఫ్ట్, డిజైర్, బ్రెజ్జా, గ్రాండ్ విటారా, జిమ్నీ మరియు ఇన్విక్టో. ఇంకా, నియంత్రణ అవసరాల కంటే చాలా ముందు, మారుతి సుజుకి అన్ని వేరియంట్లలో, అన్ని మోడళ్లలో, దేశంలోని విశాలమైన పోర్ట్‌ఫోలియోలో ప్రామాణిక ఫీచర్‌గా ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ ను అందిస్తుంది.

ఫలితాలపై భారత రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మాట్లథ/థప్ట "భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ కింద మేడ్-ఇన్-ఇండియా హై వాల్యూమ్ మెయిన్ స్ట్రీమ్ కార్లు ఆదర్శప్రాయ-ుమైన భద్రతా రేటింగ్‌లను సాధించడం చూడటం నాకు చాలా గర్వంగా ఉంది. ఈ కార్యక్రమంలో ప్రపంచ భద్రతా ప్రోటోకాల్‌లతో పోల్చదగిన కఠినమైన మరియు సమగ్రమైన, పరీక్ష మరియు మూల్యాంకన ప్రమాణాలు ఉన్నాయి. దేశంలోని కస్టమర్లలో భద్రతా అవగాహన పెంచడం దీని లక్ష్యం. భారత్ భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ లో ఆకట్టుకునే అరంగేట్రం చేసిన మారుతి సుజుకిని నేను అభినందిస్తున్నాను, ఆల్-న్యూ డిజైర్‌కు 5-స్టార్ భద్రతా రేటింగ్‌ను పొందాను." అన్నారు.

"ఒక మాస్ మార్కెట్ తయారీదారు మారుతి సుజుకి, అన్ని విభాగాలను కవర్ చేసే అన్ని వేరియంట్ మోడళ్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా వేగంగా స్వీకరించడం చూసి నేను సంతోషంగా ఉ న్నాను. ఎంట్రీ హ్యాచ్‌బ్యాక్ నుండి ప్రీమియం ఎస్ యువీ వరకు ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, వాహన భద్రత వైపు మారుతి సుజుకి చేసిన ముఖ్యమైన ముందడుగు. ఇది ఇతర తయారీదారులు తమ మోడళ్ల యొక్క అన్ని వేరియంట్‌లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణిక లక్షణంగా మార్చడానికి ప్రోత్సహిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. కార్ల పరిశ్రమ దాని వాహన భద్రతా ప్రోటోకాల్‌లను బలోపేతం చేస్తున్నప్పుడు, అన్ని 2 మరియు 4-వీలర్ వినియోగదారులు మరియు పాదచారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, సీటు బెల్టులు పెట్టుకోవాలని మరియు రహదారి భద్రతను ఉమ్మడి బాధ్యతగా చేయాలని నేను గట్టిగా కోరుతున్నాను." అన్నారు.

## కాంటినెంటల్ హాస్పిటల్స్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం



హైదరాబాద్ : కాంటినెంటల్ హాస్పిటల్స్, గచ్చిబౌలి, హైదరాబాద్ 2025 ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇన్-హౌస్ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించింది, దీనిలో గత మూడు రోజులుగా 100 మందికి పైగా రక్తదాతలు రక్తదానం చేశారు. రక్తదాన కార్యక్రమంతో పాటు, కాంటినెంటల్ హాస్పిటల్స్ ఈ ప్రాంతంలోని కార్పొరేట్లు మరియు నివాసితులకు రక్తదానం యొక్క ప్రాముఖ్యత మరియు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించడానికి ఒక భారీ అవగాహన ప్రచారాన్ని కూడా చేపట్టింది. అత్యవసర పరిస్థితులతో పాటు వివిధ వ్యాధుల చికిత్సలో రక్తం యొక్క అవసరాన్ని తగ్గించకూడదు.

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా, కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు %ు% ఛైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి అందరికీ ఒక యూనిట్ రక్తం వాస్తవానికి మూడు ప్రాణాలను కాపాడుతుందని మరియు అత్యవసర పరిస్థితుల్లో విలువైన ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని గుర్తు చేశారు.

ఈ డ్రైవ్‌లో ప్రముఖ రక్తదాతలలో టిజిఐఐసి జోనల్ మేనేజర్ %ు% కమిషనర్ శ్రీమతి కవిత ముత్యాల ఉన్నారు, వారు ఆసుపత్రిలో రక్తదానం చేసి ఇతరులను కూడా అలా చేయమని ప్రోత్సహించారు. వివిధ విభాగాలకు చెందిన అనేక మంది ఆసుపత్రి ఉ ద్యోగులు రక్తదానంలో పాల్గొని ఈ మంచి పనికి తోడ్పడటానికి ముందుకు వచ్చారు.

## తరాలను తీర్చిదిద్దే బంధాలను కలిపే నికాన్ ఇండియా



ఈ ఫాదర్స్ డే సందర్భంగా, నికాన్ ఇండియా ఒక హృదయాన్ని కదిలించే ప్రచారాన్ని ప్రారంభించింది, ఇది సృష్టికర్తలను తండ్రుల నిశ్శబ్ద బలం మరియు శాశ్వత ప్రభావాన్ని విరామం ఇవ్వడానికి, ప్రతిబింబించడానికి మరియు గౌరవించడానికి ఆహ్వానించింది. ప్రచారం యొక్క గుండె వద్ద ఒక సరళమైన కానీ శక్తివంతమైన ప్రశ్న ఉంది: నికాన్ ప్రముఖ కంటెంట్ సృష్టికర్తలు తమ తండ్రితో వారి అత్యంత ప్రియమైన జ్ఞాపకాన్ని తిరిగి సందర్శించి పంచుకోవాలని ప్రోత్సహించింది, నికాన్ కెమెరా లెన్స్ ద్వారా శాశ్వతంగా సంగ్రహించబడింది. ఆ తర్వాత జరిగినది వెచ్చదనం, నోస్టాల్జియా మరియు ప్రేమతో నిండిన కథల అందమైన ప్రదర్శన.

సన్నిహిత దృశ్యాలు మరియు హృదయపూర్వక ప్రతిబింబాల ద్వారా, ఈ ప్రచారం పితృత్వం యొక్క సారాంశాన్ని, చెప్పని బంధాలను, తరతరాలుగా అందించబడిన మార్గదర్శకత్వాన్ని మరియు తరచుగా అర్థమయ్యే రోజువారీ క్షణాలను జీవం పోసింది. ఇది వీడియోగ్రఫీ లేదా ఫోటోగ్రఫీ గురించి మాత్రమే కాదు, ఎప్పటికీ మసకబారని వారసత్వాలను సంరక్షించడం గురించి.

ఈ కార్యక్రమం గురించి తన ఆలోచనలను పంచుకుంటూ, నికాన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ మాట్లాడుతూ, "ఈ ప్రచారం తండ్రులు మరియు వారి పిల్లల మధ్య పంచుకున్న శాశ్వత బంధానికి హృదయపూర్వక నివాళి, తరతరాలుగా ప్రేమ, విలువలు మరియు చెప్పలేని బలాన్ని కలిగి ఉన్న సంబంధం.

సృష్టికర్తలు ఆ క్షణాలను తిరిగి సందర్శించడం, వారి సంబంధాలను ప్రతిబింబించడం మరియు వారి తండ్రులు నేడు వారు ఎవరో ఎలా రూపొందించారో మరియు వారు ఇప్పుడు ఆ సారాన్ని వారి స్వంత పిల్లలకు ఎలా అందజేస్తారో వ్యక్తపరచడం నిజంగా హృదయాన్ని తాకింది. పదాలు తరచుగా చేయలేని భావోద్వేగాలను ఈ కథలు అందంగా సంగ్రహించాయి, ఫ్రేమ్‌కు మించి జీవించే జ్ఞాపకాలను సృష్టిస్తాయి." అన్నారు.

ఈ దృశ్య కథలు భావోద్వేగాలు, చెప్పలేని బంధాలు, జీవిత పాఠాలు, తరాల జ్ఞానం మరియు పితృత్వాన్ని ప్రత్యేకంగా చేసే సున్నితమైన క్షణాలను ప్రదర్శిస్తాయి. కేవలం ఒక ప్రచారం కంటే, ఇది రాబోయే తరాల కోసం కాలక్రమేణా ఘనీభవించిన భావోద్వేగాల చిత్రాల ద్వారా జీవించే కథ చెప్పే వేడుక.

ఈ చొరవ ద్వారా, మానవ సంబంధాలను జరుపుకోవడానికి కథ చెప్పే శక్తిపై నికాన్ మరోసారి తన నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది. నిజమైన కథలు మరియు ప్రామాణిక సృష్టికర్తలకు మద్దతు ఇవ్వడం ద్వారా, బ్రాండ్ నిజంగా ముఖ్యమైన వాటిని, మనం ఎవరో రూపొందించే సంబంధాలను డాక్యుమెంట్ చేయడానికి ప్రజలను ప్రేరేపిస్తూనే ఉంది.

# మైనర్ బైక్ నడిపితే రూ.25,000,

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే ఇకపై రూ.వేలల్లోనే ఫైన్

మన దేశంలో నిర్లక్ష్యం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని సర్వేలు చెబుతున్నాయి. అందుకే ఇలాంటి రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం కఠినమైన ట్రాఫిక్ రూల్స్ ని అమలుచేయాలని నిర్ణయించింది. అతివేగం, మద్యం తాగి డ్రైవ్ చేయడం, పిల్లలు వెహికల్స్ నడపడం, సిగ్నల్స్ క్రాస్ చేయడం ఇలా ట్రాఫిక్ రూల్స్ పాటించని కారణంగా ఏటా వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అందుకే చలానాలు భారీగా పెంచింది. ముఖ్యంగా మైనర్ల వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నామని అధికారులు గుర్తించారు. ఇకపై సిగ్నల్ జంప్ చేసినా కూడా రూ.వేలల్లో ఫైన్ వేస్తారు.

**రూల్స్ పాటించకపోతే ఫైన్ రూ.వేలల్లోనే..**

రోడ్డు ప్రమాదాల వల్ల ఈజీగా ప్రాణాలు పోతున్నాయి. చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి కారణమవుతోంది. కుటుంబ సభ్యులను పోగొట్టుకొని ఆ కుటుంబాలు మానసికంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయి. ఇలాంటి ప్రమాదకరమైన నేరాలను అరికట్టడమే లక్ష్యంగా కఠినమైన ట్రాఫిక్ రూల్స్ అమలు చేయాలని నిర్ణయించుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పింది.

**కొత్త రూల్స్ ప్రకారం శిక్షలు ఎలా ఉన్నాయంటే..**

మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ మొదటి సారి పట్టుబడితే వారికి రూ.10,000 జరిమానా విధిస్తారు. లేదా ఆరు నెలల జైలు శిక్ష వేస్తారు. ఇదేవిధంగా రెండో సారి దొరికితే రూ.15,000 జరిమానా, రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారు. రెడ్ సిగ్నల్ జంప్ చేస్తే ఇప్పటి వరకు రూ.500 ఫైన్ వేసేవారు. ఇ-చలానా ఫోన్ కి లేదా మెయిల్ కి వచ్చేది. ఇకపై రెడ్ సిగ్నల్ క్రాస్ చేస్తే రూ.5,000 ఫైన్ కట్టాలి.

**స్పీడ్ లిమిట్ దాటినా రూ.5,000 ఫైన్**

రోడ్డుపై వెళ్తున్నప్పుడు స్పీడ్ లిమిటేషన్స్ కనిపిస్తాయి. వాటిని పాటిస్తూ ప్రయాణం చేస్తే సేఫ్ గా గమ్యస్థానం చేరుకోవచ్చు. వాటిని అతిక్రమించే డ్రైవర్లకు కూడా ఇకపై ఫైన్ వేయనున్నారు. అది రూ.వందల్లో కాకుండా ఏకంగా రూ.5,000 వరకు జరిమానా విధిస్తారు. అదేవిధంగా అధిక బరువుతో వెళ్లే ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ యజమానులకు రూ.20,000 కంటే ఎక్కువ జరిమానా విధిస్తారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపితే ఇప్పుడు ఏకంగా రూ.5,000 ఫైన్ కట్టాల్సిందే. అయితే మీరు గాని డిజీ లాకర్, ఎంపరివాహన్ లాంటి యాప్‌లోని డిజిటల్ కాపీలు చూపిస్తే మీరు ఎలాంటి ఫైన్ కట్టాల్సిన పని లేదు.



**పొల్యూషన్ సర్టిఫికేట్ లేకపోయినా రూ.10,000**

హెల్మెట్, సీట్ బెల్ట్ ఏం పెట్టుకుంటాం లే అని చాలా మంది నిర్లక్ష్యం వహిస్తారు. కాని ప్రమాదం జరిగినప్పుడు అవే మన ప్రాణాలు కాపాడతాయన్న విషయాన్ని ఎవరూ గుర్తించరు. అందుకే ఇకపై హెల్మెట్ పెట్టుకోకపోయినా, సీట్ బెల్ట్ ధరించకపోయినా రూ.1,000 ఫైన్ వేస్తారు. అంతే కాకుండా 3 నెలల పాటు లైసెన్స్ కూడా సస్పెండ్ చేస్తారు. పొల్యూషన్ సర్టిఫికేట్ లేకపోయినా, అసలు తీసుకోకపోయినా రూ.10,000 జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధిస్తారు. అంతేకాకుండా సామాజిక సేవ చేయాలని డ్యూటీ కూడా వేస్తారు.

**మైనర్ డ్రైవింగ్ చేస్తే జైలే..**

మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే బండి యజమానికి రూ.25,000 ఫైన్ వేస్తారు. అంతేకాకుండా అతను 3 సంవత్సరాల జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుంది. దీంతో పాటు అతని వాహన రిజిస్ట్రేషన్ ఒక సంవత్సరం పాటు రద్దు అవుతుంది. ఇదే సంఘటనలో మైనర్ 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు లైసెన్స్ పొందకుండా నిషేధం విధిస్తారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఇప్పుడు రూ.5,000 వరకు జరిమానా విధిస్తారు. ఎందుకంటే ఇలాంటి ప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయని అధికారులు గుర్తించారు.



# దుబాయ్లో మెరీనా పినాకిల్ అగ్నిప్రమాదం

- కాలిపోయిన 67 అంతస్తుల భవనం
- తీవ్ర భయాందోళనలో వేలాది మంది ప్రజలు
- 764 ఫ్లాట్ల నుండి ప్రజలను తరలించిన అధికారులు
- ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రకటన

దుబాయ్ అంతటా షాక్కు కలిగించిన ఒక భయంకరమైన సంఘటన శనివారం రాత్రి జరిగింది. నగరంలోని ప్రసిద్ధ "టైగర్ టవర్" అని పిలువబడే 67 అంతస్తుల మెరీనా పినాకిల్ భవనంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో భవనంలో నివసిస్తున్న వేలాది మంది ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. కానీ, అగ్నిమాపక దళాలు తక్షణమే చర్య తీసుకొని 3,820 మంది నివాసితులను సురక్షితంగా ఎవాక్యుయేట్ చేసాయి ఇది నిజంగా ఒక అద్భుతమైనరక్షణ కార్యాచరణ! ఎలా మొదలైంది? ఏమి జరిగింది? భవనం యొక్క బయటి భాగంలో మంటలు చెలరేగడం ప్రారంభమై, కొద్ది సేపటికే అది పెద్ద ఎత్తున వ్యాపించింది. దుబాయ్ సివిల్ డిఫెన్స్ వెంటనే ప్రతిస్పందించి, 6 గంటల పాటు అవిశ్రాంతంగా పనిచేసి మంటలను నియంత్రణలోకి తెచ్చారు. భవనంలోని 764 ఫ్లాట్ల నుండి ప్రజలను తరలించడంలో అధికారులు అద్భుతమైన సమన్వయాన్ని చూపించారు. అదృష్టవశాత్తు ప్రాణనష్టం లేదు! ఈ భయంకరమైన సంఘటనలో ఎవరికీ గాయాలు కానీ, ప్రాణహాని కానీ జరగకపోవడం ఒక పెద్ద ఓదార్పు. హై-రైజ్ భవనాల భద్రత, అగ్నిమాపక ఏర్పాట్లు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. దుబాయ్ మరోసారి తన అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఈ కఠినమైన సమయంలో అందరూ ఒక్కటై ముందుకు సాగుతున్నారు.

# నేటి నుంచి జీ7 శిఖరాగ్ర సదస్సు

- పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడీ
- ఇప్పటికే సైప్రస్లో కాలు మోపిన ప్రధాని
- ప్రపంచ సమస్యలపై చర్చించడానికి గొప్పవేదిక జి7 అంటూ మోడీ ట్వీట్లు
- టెర్రరిజాన్ని ఎదుర్కోవడానికి విశ్వ వ్యాప్తంగా అవగాహన పెంచే యత్నం
- జి 7 సదస్సు అనంతరం కెనడాకు పయనం
- 18 వ తేదిన క్రోయేషియా సందర్శన




న్యూ ఢిల్లీ మూడు దేశాల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్రమోడీ నేడు బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత సైప్రస్లో అడుగుపెట్టారు..అక్కడ జరిగే పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొననున్నారు. 16 వరకు మోడీ సైప్రస్ పర్యటనలో ఉంటారు
అక్కడ పర్యటన ముగిసిన అనంతరం మంగళవారం నాడు కెనడాకు బయలుదేరి వెళ్తారు. 16-17 వరకు జీ-7 సమావేశంలో పాల్గొంటారు. కెనడాలో మంగళవారం జరగనున్న జీ7 (గ్రూప్ ఆఫ్ సెవెన్) దేశాల కూటమి శిఖరాగ్ర సమావేశంలో మోదీ పాల్గొంటారు. ప్రపంచంలోని ఏడు ప్రధాన పారిశ్రామిక దేశాలైన కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యునైటెడ్ కింగ్డమ్, యునైటెడ్ స్టేట్స్ సభ్యులుగా ఉన్న ఈ కూటమి సమావేశంలో పలు అంతర్జాతీయ, ఆర్థిక, రాజకీయ అంశాలపై చర్చలు జరగనున్నాయి. దీని తర్వాత జూన్ 18న క్రొయేషియాలో పర్యటిస్తారు. 19వ తేదిన ఆయన తిరిగి ఇండియాకు తిరిగివస్తారు. ఈ జీ7 సమావేశం ప్రపంచ సమస్యలపై చర్చించడానికి, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతను వివరించడానికి ఒక గొప్ప వేదిక అంటూ మోడీ ట్వీట్ చేశారు. జూన్ 15-16 తేదీలలో, అధ్యక్షుడు . నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు నేను రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ను సందర్శిస్తాను. సైప్రస్ మధ్యధరా ప్రాంతం మరియు %జుఖ%లో సన్నిహిత మిత్రుడు మరియు ముఖ్యమైన భాగస్వామి. ఈ పర్యటన చారిత్రక బంధాలను నిర్మించుకోవడానికి మరియు వాణిజ్యం, పెట్టుబడి, భద్రత, సాంకేతికత రంగాలలో మా సంబంధాలను విస్తరించడానికి మరియు ప్రజల నుండి ప్రజల మధ్య మార్పిడిని ప్రోత్సహించడానికి అవకాశాన్ని అందిస్తుంది. అన్నారు. జూన్ 18న, క్రొయేషియా రిపబ్లిక్ పర్యటన మరియు అధ్యక్షుడు జోరాన్ మిలనోవిక్ మరియు ప్రధాన మంత్రి ఆండ్రేజ్ ప్లెన్కోవిక్లతో సమావేశాల కోసం ఎదురు చూస్తున్నాను. మన రెండు దేశాలు శతాబ్దాల నాటి సన్నిహిత సాంస్కృతిక సంబంధాలను కలిగి ఉన్నాయి. భారత ప్రధానమంత్రి క్రొయేషియాకు తొలిసారిగా చేసిన పర్యటన కావడంతో, ఇది పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో ద్వైపాక్షిక సహకారానికి కొత్త మార్గాలను తెరుస్తుంది. సీమాంతర ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి మద్దతు ఇచ్చినందుకు భాగస్వామి దేశాలకు కృతజ్ఞతలు తెలిపేందుకు, అలాగే, టెర్రరిజాన్ని ఎదుర్కోవడానికి ప్రపంచ వ్యాప్తంగా అవగాహనను పెంపొందించేందుకు కూడా మూడు దేశాల పర్యటన ఒక అవకాశం అవుతుందని మోదీ భావిస్తున్నారు.

# ప్రాణాలు ఎలాగూ మిగల్లేదు

- కనీసం మృతదేహాలైనా ఇవ్వండి
- విమాన ప్రమాదఘటన బాధితకుటుంబాల ఆవేదన
- సజీవ దహనమైన వారి మృతదేహాలను గుర్తించడం కష్టతరమవుతోందంట్ర అధికారులు
- డిఎన్ఏ పరీక్షలు సైతం కత్తిమీద సాములా మారిందంటూ ఆందోళనలు



అహ్మదాబాద్ : అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘటనలో సజీవ దహనమైన వారి మృతదేహాలను గుర్తించడం కష్టతరమవుతోంది. శరీరాలు ఛిద్రమైపోవడంతో అవి ఎవరివో తేల్చడం కత్తిమీద సాములా మారింది. ప్రతి శరీరభాగానికి డీఎన్ఏ టెస్టులు చేయాల్సి రావడంతో ఎక్కువ సమయం తీసుకుంటోంది. మరోవైపు మాంసపు ముద్దలు ఇచ్చి.. 'ఇవి మీ వారివే' అని వైద్యులు చెబుతుంటే.. బంధువులు అంగీకరించలేకపోతున్నారు. ఒకట్రెండు ముక్కలు కాకుండా పూర్తి మృతదేహాలను అప్పగిస్తే అంత్యక్రియలైనా గౌరవంగా నిర్వహించుకుంటామంటూ వారు పడుతున్న ఆవేదన గుండెల్ని మెలిపెడుతోంది.
డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్న అహ్మదాబాద్లోని సివిల్ ఆస్పత్రిలోని శవాగారం వద్ద.. మృతదేహాన్ని తీసుకొచ్చే సంచీలో రెండు తలలు ఉండటం వివాదానికి తావిచ్చింది. అప్రమత్తమైన వైద్యాధికారులు వెంటనే మరోసారి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. తన కుటుంబ సభ్యుల అవశేషాలన్నీ అప్పగించమని ఓ వ్యక్తి అధికారులను వేడుకున్నారు. అయితే, అది సాధ్యం కాదని అతి కష్టం మీద ఆయనను అధికారులు ఒప్పించారు. కష్టమని తెలిసినా.. ఆత్మీయులను కోల్పోయిన బాధలో బాధిత కుటుంబీకులు వైద్యులను ప్రాధేయపడుతున్న తీరు కన్నీరు తెప్పిస్తోంది. ఓ వైపు కుటుంబీకులను కోల్పోయామన్న బాధ, మరోవైపు కనీసం వారి మృతదేహాలను కూడా ఇంటికి తీసుకెళ్లలేకపోతున్నామన్న ఆవేదనతో ఆస్పత్రి ఆవరణలో పరిస్థితి హృదయవిదారకంగా మారింది.
విమాన ప్రమాదంలో మృతి చెందినవారి మృతదేహాలను అహ్మదాబాద్లోని 1200 పడకల సివిల్ ఆస్పత్రిలో భద్రపరిచారు. రక్తసంబంధీకుల నుంచి డీఎన్ఏ నమూనాలను సేకరించి, మృతదేహాల నమూనాలతో సరిపోల్చి.. బంధువులకు అప్పగిస్తున్నారు. ఇప్పటి వరకు 14 మంది మృతుల డీఎన్ఏను వారి కుటుంబ సభ్యుల జన్యు పరీక్షలతో సరిపోలినట్లు అధికారులు వెల్లడించారు. డీఎన్ఏ పరీక్షతో పనిలేకుండా బంధువులు గుర్తుపట్టిన 8 మృతదేహాలను ఇప్పటికే వారి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. వీలైనంత వరకు మిగతా మృతుల డీఎన్ఏను గుర్తించేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. బాధితుల కుటుంబాలతో సమన్వయం చేసుకోవడానికి 230 బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.



# ఉత్తరాఖండ్లో కుప్పకూలిన హెలికాప్టర్

- చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం
- ఘటనపై ఏఏఐబీ దర్యాప్తు
- హైలెవెల్ కమిటీ ఏర్పాటు- సర్వీసులు నిలిపివేత

గౌరీకుండ్ : ఉత్తరాఖండ్లో మరో విషాద ఘటన జరిగింది. గౌరీకుండ్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఆర్యన్ ఏవియేషన్కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్నాథ్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం ఆర్యన్ ఏవియేషన్ కంపెనీ హెలికాప్టర్ 5.20 నిమిషాలకు కేదార్నాథ్ నుంచి భక్తులతో గుప్తకాశీ వెళ్తున్న క్రమంలో ఘటన జరిగింది. ఈ మేరకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో బయలుదేరిన 10 నిమిషాలకే హెలికాప్టర్ కూలిపోయింది. దీంతో పైలట్, ఓ చిన్నారితో పాటు హెలికాప్టర్లో ఏడుగురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టాయి.

**మరణించిన వారి వివరాలు:**

శ్రద్ధ రాజ్కుమార్ జైస్వాల్ (35) – మహారాష్ట్ర
కాశీ (25) – మహారాష్ట్ర
రాజ్ కుమార్ సురేష్ జైస్వాల్ (41) – గుజరాత్
విక్రమ్ – ఉత్తరాఖండ్
వినుద్ దేవి (66) – ఉత్తర్రప్రదేశ్
తుషిత్ సింగ్ (19) – ఉత్తర్రప్రదేశ్
కెప్టెన్ రాజ్ వీర్ సింగ్ చౌహాన్ (పైలట్)

ప్రాథమిక సమాచారం ప్రకారం ఆర్యన్ ఏవియేషన్కు చెందిన హెలికాప్టర్ కేదార్నాథ్ నుంచి గుప్తాకాశీ స్థావరానికి తిరిగి వస్తుంది. ఈ క్రమంలో వాతావరణం ఆకస్మాత్తుగా మార్పులు రావడం వల్ల ప్రమాదం జరిగింది. అయితే పైలట్ హెలిన లోయ నుంచి వారిని బయటికి తీసుకురావడానికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ప్రయాణికులను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నాయి" అని జిల్లా పర్యటక శాఖ అధికారి రాహుల్ చౌబె తెలిపారు.

**మహారాష్ట్రకు చెందిన దంపతులు, కుమార్తె :**

మహారాష్ట్రలోని యావత్మల్కు చెందిన రాజ్కుమార్ జైస్వాల్- శ్రద్ధా దంపతులు, వారి రెండేళ్ల కుమార్తె కాశీ హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీరితో కూడిన హెలికాప్టర్ ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు కేదార్నాథ్ నుంచి గుప్త్ కాన్షీకి బయలుదేరింది. గౌరీ కుండ్ అడవులకు దాదాపు 5 కి.మీ ఎగువ ఉన్న కొండ ప్రాంతానికి చేరుకోగానే అది కూలిపోయింది. మహారాష్ట్రలోని వణికి చెందిన మాజీ ఎమ్మెల్యే విశ్వాస్ నందేకర్ ఈవిషయాన్ని విలేకరులకు తెలియజేశారు. ట్రాన్స్పోర్ట్ వ్యాపారం చేసే రాజ్కుమార్ జైస్వాల్ ఫ్యామిలీ జూన్ 12న యావత్మల్ నుంచి కేదార్నాథ్కు బయలుదేరి వెళ్లిందని అని ఆయన చెప్పారు. ఈ ప్రమాదంలో చనిపోయిన ఏడుగురిలో నలుగురు భక్తులతో పాటు శిశువు, హెలికాప్టర్ పైలట్, బద్రీనాథ్-కేదార్నాథ్ ఆలయ ఉద్యోగి ఉన్నారు.

**ఆర్మీలో 15 ఏళ్లు పనిచేసిన హెలికాప్టర్ పైలట్ :**

ఈ ప్రమాదంలో చనిపోయిన హెలికాప్టర్ పైలట్ పేరు రాజ్వీర్ సింగ్ చౌహాన్. రాజస్థాన్లోని జైపూర్లో ఉన్న శాస్త్రీ నగర్ వాస్తవ్యుడు. ఆయన భారత ఆర్మీలో దాదాపు 15 ఏళ్లకుపైగా సేవలు అందించారు. హెలికాప్టర్ నడపడంలో మంచి అనుభవం ఉంది. రాజ్వీర్ సింగ్ చౌహాన్ మరణం గురించి ఆయన తండ్రికి అధికార వర్గాలు సమాచారాన్ని అందించాయి. దట్టమైన పొగమంచు వల్ల పైలట్కు మార్గం సరిగ్గా కనిపించక ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని రుద్రప్రయాగ్ జిల్లా విపత్తు నిర్వహణ విభాగం అధికారి నందన్ సింగ్ రాజ్వార్ చెప్పారు.

**హెలికాప్టర్ల ప్రమాదంపై అత్యున్నత స్థాయి కమిటీ :**

హెలికాప్టర్ ప్రమాద ఘటనపై సమీక్షించేందుకు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కేదార్నాథ్ పుణ్యక్షేత్రానికి రాకపోకలు సాగించే హెలికాప్టర్ సర్వీసుల భద్రతను మరింత పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. హెలికాప్టర్ సర్వీసులను నడిపే సంస్థలు పాటించాల్సిన భద్రతా ప్రమాణాల పెంపుపైనా చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం హెలికాప్టర్ సర్వీసుల నిర్వహణపై సీఎం ధామి కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు. హెలికాప్టర్ల పూర్తిస్థాయి సాంకేతిక స్థితిగతుల తనిఖీని తప్పనిసరి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందుకోసం హెలికాప్టర్ సర్వీసుల ఆపరేటర్లు నిర్దిష్టమైన నిబంధనలను పాటించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రం పరిధిలో జరిగిన అన్ని హెలికాప్టర్ ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తునకు అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని సీఎం ధామి ప్రకటించారు. హెలికాప్టర్ ప్రమాదాలకు గల కారణాలతో అది అందించే అధ్యయన నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయాలు ఉంటాయన్నారు. ఈ ప్రమాదాలకు కారణమైన వ్యక్తులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**హెలికాప్టర్ ప్రమాదం విచారకరం** : అశోక్ గహ్లోత్, రాజస్థాన్ మాజీ సీఎం 'ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదంలో ఏడుగురు చనిపోయారనే వార్త నన్ను కలచివేసింది. ఈ ఘటనలో జైపుర్కు చెందిన హెలికాప్టర్ పైలట్ రాజ్వీర్ సింగ్ చౌహాన్ చనిపోవడం బాధాకరం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. ఈ కష్టకాలంలో భగవంతుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలి' అని పేర్కొంటూ రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ ట్వీట్ చే

**ప్రమాదంపై సీఎం ధామి స్పందన :**

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమాచారం తెలిసిన వెంటనే సీఎం పుష్కర్ సింగ్ ధామి తన సోషల్ మీడియాలో స్పందించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులతో సహ అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నాయని పేర్కొన్నారు. ప్రయాణీకులందరి భద్రత కోసం బాబా కేదార్ను ప్రార్థిస్తున్నానని ఎక్స్లో వెల్లడించారు.



# విజయ్ రూపాణీ మృతదేహం గుర్తింపు

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మాజీ సీఎం



అహ్మదాబాద్: గుజరాత్లోని అహ్మదాబాద్లో ఈ నెల 12న జరిగిన ఘోర విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం, భాజపా సీనియర్ నేత విజయ్ రూపాణీ మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన మూడు రోజుల అనంతరం ఆయన మృతదేహాన్ని గుర్తించినట్లు గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ వెల్లడించారు. రూపాణీ కుటుంబ సభ్యుల నమూనాలతో మృతదేహం డీఎన్ఏ సరిపోలిందన్నారు. దీంతో భౌతికకాయాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు. ఇప్పటిదాకా 32 మంది మృతుల డీఎన్ఏ వారి కుటుంబసభ్యుల జన్యు పరీక్షలతో సరిపోలినట్లు బీజే వైద్య కళాశాల సీనియర్ ప్రభుత్వ వైద్యుడు తెలిపారు. డీఎన్ఏ పరీక్ష నిర్వహించి.. ఇప్పటి వరకు 14 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. పరీక్షతో పనిలేకుండా బంధువులు గుర్తుపట్టిన 8 మృతదేహాలను ఇప్పటికే వారి కుటుంబసభ్యులకు ఇచ్చారు. ప్రమాద తీవ్రత వల్ల చాలా వరకు గుర్తుపట్టలేని విధంగా కాలిపోవడంతో డీఎన్ఏ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. ఒక్కో పరీక్షకు ఎక్కువ సమయం పడుతుండడం గుర్తింపు ఆలస్యం అవుతోందని తెలిపారు. బాధితుల కుటుంబాలతో సమన్వయం చేసుకోవడానికి 230 బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన 11 మంది విదేశీయుల కుటుంబాలను ఇప్పటికే సంప్రదించామన్నారు.

# బోయింగ్ 787 నిర్వహణలో మా ప్రమేయం లేదు

## టర్కీ ప్రభుత్వం స్పష్టికరణ



టర్కీ : అహ్మదాబాద్ విమానాశ్రయం వద్ద జరిగిన ఘోర విమాన ప్రమాదం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఘటనకు సంబంధించి టర్కిష్ టెక్నిక్ ఎయిర్ ఇండియాతో నిర్వహణ ఒప్పందాన్ని కలిగి ఉన్నప్పటికీ.. అది బోయింగ్ 777 వైడ్-బాడీ విమానాలకు మాత్రమే పరిమితం అని, బోయింగ్ 787-8 డ్రీమ్లైనర్ను కవర్ చేయదని అధికారులు వివరించారు. ఈ ఒప్పందాలు 2024, 2025లో సంతకం చేయబడ్డాయి.
ఈ ఒప్పందం కింద 787-రకం విమానాలు ఏ సేవలు అందించబడలేదు. ఇప్పటి వరకు, టర్కిష్ టెక్నిక్ ఈ రకమైన ఎటువంటి ఎయిర్ ఇండియా విమానానికి నిర్వహణ నిర్వహించలేదు అని టర్కీ ఓ ప్రకటనలో నొక్కి చెప్పింది. ప్రాణాంతక ప్రమాదంలో చిక్కుకున్న విమానం సాంకేతిక స్థితికి టర్కీని అనుసంధానించే తప్పుడు సమాచారాన్ని తొలగించడం లక్ష్యంగా పెట్టుకుంది. లండన్ గాట్విక్కు వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 కూలిపోయిన తర్వాత నిర్వహణ సంబంధిత సమస్యల గురించి విస్తృతమైన ఊహాగానాల మధ్య ఈ స్పష్టత వచ్చింది. 242 మందితో కూడిన బోయింగ్ 787-8 విమానం అహ్మదాబాద్ నుండి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడంతో ఫలితంగా పెద్ద విమానయాన విషాదం సంభవించింది. భారతదేశ పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ ఈ సంఘటనపై వివరణాత్మక దర్యాప్తు ప్రారంభించింది. కారణం ఇంకా అధికారికంగా నిర్ణయించబడనప్పటికీ, విమాన నిర్వహణ పద్ధతులపై ప్రపంచవ్యాప్తంగా పరిశీలన తీవ్రమైంది. దీని వలన టర్కీతో సహా అనేక మంది వాటాదారులు బహిరంగ వివరణలు జారీ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ గాట్విక్కు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఏఐ-171 విమానం టేకాఫ్ తర్వాత తక్కువ సమయంలోనే కూలిపోయింది. విమానంలో 242 మంది ప్రయాణిస్తున్నారు. వీరిలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. కేవలం ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడగా, మిగిలిన 241 మంది మరణించారు. అదేవిధంగా, భూమిపై 31 మంది మరణించడంతో మొత్తం మృతుల సంఖ్య 274కి చేరింది.

# పాక్ చెప్పేవి అన్నీ అబద్ధాలే

## పాకిస్థాన్ పరువు తీసిన రాఫెల్ కంపెనీ సిఈఓ

న్యూఢిల్లీః కొన్ని వారాల క్రితం భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఏప్రిల్లో జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ను చేపట్టి.. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసింది. అయితే.. ఈ దాడి సమయంలో భారత్కు చెందిన రాఫెల్ యుద్ధ విమానాలను కూల్చేశామని అప్పట్లో పాకిస్థాన్ ప్రకటించింది. కానీ, పాకిస్థాన్ వాదనను ఫ్రెంచ్ విమానాల తయారీ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్ సిఈఓ ఎరిక్ ట్రాపియర్ ఆ ఆరోపణలను 'తప్పు' అని పేర్కొన్నారు. ఫ్రెంచ్ మ్యాగజైన్ ఛాలెంజెస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆపరేషన్ సిందూర్ సమయంలో రాఫెల్ నష్టాలకు సంబంధించి భారత ప్రభుత్వం నుండి ఎటువంటి అధికారిక సమాచారం రాలేదని, కానీ మూడు రాఫెల్లను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదన "తప్పు" అని ట్రాపియర్ స్పష్టం చేశారు. పారిస్ ఎయిర్ షోకు ముందు మాట్లాడిన ట్రాపియర్ "భారతీయులు కమ్యూనికేట్ చేయలేదు, కాబట్టి ఏమి జరిగిందో మాకు కచ్చితంగా తెలియదు. పాకిస్తాన్ చెబుతున్నది తప్పు అని మాకు ఇప్పటికే తెలుసు" అని అన్నారు. ఆధునిక యుద్ధాల్లో జెట్లకు నష్టం కలిగిందా అని కాకుండా.. తమ మిషన్ లక్ష్యం చేరుకుందా లేదా అని ఆలోచించాలని అన్నారు. ఎఫ్-22 ఎయిర్ ఫోర్స్ ఎయిర్ సుపీరియారిటీ స్టెల్త్ ఫైటర్, ఎడిటర్ నోట్ తో వైమానిక ఘర్షణలో, రాఫెల్కు ఇది సంక్లిష్టంగా ఉంటుందని స్పష్టంగా తెలుస్తుంది. కానీ మీరు ఎయిర్-టు-ఎయిర్ మిషన్లు, నిఘా, ఎయిర్-టు-గ్రౌండ్ దాడులు, అణు మిషన్లు, విమాన వాహక నౌకను ప్రారంభించడానికి సామర్థ్యం ఉన్న ఒకే విమానం కోరుకుంటే, రాఫెల్ నిజంగా ప్రపంచంలోనే అత్యుత్తమ విమానం అని అన్నారు. ఇది ఫ్రెంచ్ సాయుధ దళాలు, వాటిని కొనుగోలు చేసిన దేశాల అవసరాలను సంపూర్ణంగా తీరుస్తుందని ట్రాపియర్ తెలిపారు.

# తమిళ ఉపాధ్యాయురాలికి అరుదైన గౌరవం

- లండన్, బ్రిటిష్ పార్లమెంట్లో సత్కారం
- 'ఈజీగా చదవడం, రాయడమెలా?'- వేలమందికి క్లాసెస్ చెప్పిన మేడమ్



చెన్నై: తమిళనాడులో ఓ ఉపాధ్యాయురాలు చేసిన కృషికి అరుదైన గౌరవం దక్కింది. తమిళ భాషను సులభంగా ఎలా రాయాలి, ఎలా చదవాలి అన్న విషయంపై అధ్యాయనం చేసి పిల్లలకు నేర్పించిన ఆమెను బ్రిటీష్ పార్లమెంటులో సత్కరించనున్నారు. ఆ మహిళ కృషిని గుర్తించిన లండన్ తమిళ సంఘం, అ అవకాశాన్ని కనకలక్ష్మికి అందించారు.

**లిటరేచర్ పై మక్కువ!**

కనకలక్ష్మి కోవిల్పట్టికి చెందినవారు. ఎంఏ తమిళ్ లిటరేచర్ను పూర్తచేశారు. ఆమె తమిళ విశ్వవిద్యాలయం నుంచి బి.లిట్. డిగ్రీ, కరంతై తమిళ సంఘం నుంచి బులావర్ డిగ్రీ, అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి బీఎడ్ డిగ్రీని సొంతం చేసుకున్నారు. రామంతపురం జిల్లాలోని ఓ పాఠశాలలో హెడ్ మాస్టర్గా పని చేశారు. తమిళంపై తనకున్న మక్కువను వదులుకోలేక టీచర్గా పనిచేయాలనే కోరికతో చెన్నైలోని షెనాయ్ నగర్ కార్పొరేషన్ స్కూల్లో చేరారు.

**23ఏళ్ల శ్రమకు గుర్తింపు :**

23ఏళ్ల నుంచి రాయడం, చదవడం రాని పిల్లలకు, పాఠాలు నేర్పిస్తున్నారు. విల్లుపురం జిల్లాలోని ఓలక్కూర్ గ్రామంలో, ఆమె ఆరు పాఠశాలల నుంచి 100 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని 40 రోజుల్లో వారికి తమిళం చదవడం, రాయడం నేర్పించారు. అదేవిధంగా, తిరువణ్ణామలై జిల్లాలో 1,56,710 మంది విద్యార్థులను తమిళం చదివించి జిల్లా కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.

**ఈజీ మేథడాలజీ! :**

2 వేల మంది టీచర్లకు తమిళం సులభంగా ఎలా చదవాలన్న దాని పై పూర్తి శిక్షణను అందించారు. పాఠాలకు సంబంధించిన వీడియోలను రికార్డ్ చేసి, %ు=% కోడ్ సహాయంతో స్కాన్ చేసి పాఠాలను వినేలాగా సులభతరం చేశారు. చెన్నైలోని వరల్డ్ తమిళ పరిశోధనా సంస్థలో 'తమిళ పఠన సామర్థ్యంలో సమస్యలు, పరిష్కారాలు'పై పరిశోధన చేయడం ద్వారా ఆమె డాక్టరేట్ కూడా పొందారు. ఇప్పుడు ఆమెకు బ్రిటిష్ పార్లమెంట్లో కనకలక్ష్మిని సత్కరించనున్నారు. అయితే ఈటీవీ భారత్తో ఉపాధ్యాయురాలు కనకలక్ష్మి మాట్లాడుతూ, "విద్యార్థులకు అక్షరాలు బోధించేటప్పుడు, వాటిని వరుస రూపంలో బోధించాలి. దీనికి సంబంధించిన పద్ధతులు ఇప్పటికే పాఠ్య పుస్తకాలలో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు అచ్చులు, హల్లులను వరుస క్రమంలో బోధించిన తర్వాత, వ నేర్పించాలి. పాఠాలను బోధించే క్రమంలో పిల్లలకు అర్థమయ్యే విధంగా కొన్ని లైన్ పార్మాట్లను ఉపయోగిస్తాను. దీని కారణంగా పిల్లలు నేర్చుకోడానికి చాలా సులభంగా ఉంటాయి" అని అన్నారు." నా తమిళ రచనల గురించి తెలిసిన లండన్ తమిళ సంఘం నన్ను అవార్డుతో సత్కరించబోతోంది. ఇది తమిళ భాషకు దక్కిన గౌరవంగా నేను భావిస్తున్నాను" అని –కనకలక్ష్మి అన్నారు
"చెన్నైలోని షెనాయ్ నగర్ గర్ల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్లో పనిచేస్తున్న తమిళ ఉపాధ్యాయురాలు కనకలక్ష్మిని %ఖఖ% పార్లమెంట్ సత్కరిస్తుంది" అని మంత్రి అన్బిల్ మహేష్ సోషల్మీడియాలో పోస్ట్ చేశారు. ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరగనున్న అయ్యన్ తిరువళ్లువర్ విగ్రహ ఆవిష్కరణలో కూడా ఆమె పాల్గొంటారని చెప్పారు. ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# విదేశాలు వెళ్తారు.... మణిపూర్ వెళ్లకెందుకు

- ప్రధాని విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ విమర్శలు
- మోదీకి 3'ఈ'లు ఉన్నాయ్, నాలుగో 'ఈ' లేదు
- కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శల ట్వీట్



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు ప్రధానికి ఎనర్జీ(శక్తి), ఎగ్జైట్మెంట్(ఉత్సుకత), ఎంథూజియాజం(ఉత్సాహం) అనే '3ఈ'లు మాత్రమే ఉన్నాయని తెలిపింది. తల్లడిల్లుతున్న మణిపుర్కు వెళ్లేందుకు ఎంపథీ (సానుభూతి) అనే నాలుగో 'ఈ' లేదని . ఆదివారం సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల పర్యటనకు మోదీ వెళ్లిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టారు.
'2023 మే నుంచి ప్రధానమంత్రి విదేశీ పర్యటనలకు వెళ్లడం ఇది 35వ సారి అని, ఇంత సుదీర్ఘ వ్యవధిలో ఒక్కసారి కూడా మణిపుర్కు వెళ్లే తీరిక మోదీకి దొరకకపోవడం దారుణం. మణిపుర్ రాష్ట్రాన్ని అత్యంత దారుణ రీతిలో ప్రధాని మోదీ విస్మరిస్తున్నారు. అక్కడి ప్రజల గోడును వినాలనే ఆసక్తే ఆయన లేదు. 2023 మే 3 నుంచి మణిపుర్కు చెందిన ఏ ఒక్కరినీ మోదీ కలవలేదు. సానుభూతి భావన(నాలుగో – ఈ) ఉన్నవాళ్లు ఎవరైనా సరే మణిపుర్ ప్రజల బాధను తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కానీ, ప్రధాని మోదీకి నాలుగో ఈ లేదు' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**'కెనడా, భారత్ బంధంపై మోదీ అంచనాలు తలకిందులు' :**

'కెనడా, భారత్లు సూత్రంలా ఎల్లప్పుడూ కలిసిమెలిసి ఉంటాయని 2015లో ప్రధాని చెప్పారు. మోదీ చెప్పింది అక్షరాలా తప్పు అని కాలక్రమంలో తేలిపోయింది. మారిన పరిస్థితులే అందుకు నిదర్శనం' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశంపై 2015లో మోదీ చేసిన వ్యాఖ్యలతో కూడిన ఒక వీడియో క్లిప్పు ఆయన తన ట్వీట్లో షేర్ చేశారు.

**'వాళ్లందరి మాటలను మోదీ వమ్ము చేశారు' :**

'భారత్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబట్టే జీ7 సదస్సుకు ఆహ్వానించామని ఇటీవలే కెనడా ప్రధానమంత్రి చెప్పారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని 2025 మే 24న నీతి ఆయోగ్ సీఈఓ ప్రకటన చేశారు.
ఈ రెండు వ్యాఖ్యల మధ్య ఉన్న తేడాను ప్రధాని మోదీ గుర్తించాలి. జీ7 సదస్సుకు భారత్ను కెనడా ఆహ్వానించదేమో అనే చర్చ జరుగుతున్న తరుణంలో మోదీ అభిమానులు గట్టిగా బల్లగుద్ది ఒక విషయాన్ని చెప్పారు. కెనడా పిలిచినా మోదీ అక్కడికి వెళ్లరని భీషణ ప్రతిజ్ఞలు చేశారు. అయితే ఎప్పటిలాగే వాళ్లందరి మాటలను మోదీ వమ్ము చేశారు. ఆయన నిజస్వరూపం బయటపడింది' అని జైరాం రమేశ్ విమర్శించారు.

# విమాన ప్రమాదానికి కేంద్రానిదే బాధ్యత

- అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిని సందర్శించిన ఖర్గే
- విశ్వస్కుమార్ రమేష్ను కలిసిన కాంగ్రెస్ అధ్యక్షుడు
- బాధితులకు భారీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్



అహ్మదాబాద్ : అహ్మదాబాద్లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి సరైన పరిహారం అందించాలన్నారు. ఖర్గే అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిని సందర్శించి గాయపడిన వారిని పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో వారికి సంతాపం తెలిపారు. గాయపడిన వైద్య విద్యార్థులను, ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి విశ్వస్కుమార్ రమేష్ను కలిశారు.
అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు."ఈ విమాన ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. బాధితుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా పరిహారం ప్రకటించలేదు. అహ్మదాబాద్ నగరం ఈ భయంకరమైన ప్రమాదాన్ని ఎప్పటికీ మరచిపోదు. గాయపడిన వారు త్వరగా కోలుకునేలా వైద్యం అందించాలని వైద్యులను కోరాం. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో మిగలడం అద్భుతం. వీలైనంత త్వరగా ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ప్రార్థిస్తున్నాం. మా పార్టీ కార్యకర్తలు రెండు రోజులుగా బాధితులకు సహాయం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఏవైన ఘటనలు జరిగితే ఇలాగే సాయం చేస్తారు. బాధితులకు మందులు లేదా మరేదైనా అవసరమైతే.. అవి స్థానికంగా అందుబాటులో లేకపోతే, మా పార్టీ కార్యకర్తలు దానిని ఏర్పాటు చేస్తారు. ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోకూడదు. గాయపడిన వారిని ఎవరూ కలిసి ఫోటోలు దిగి క్రెడిట్ తీసుకోవడానికి ప్రయత్నించవద్దు. ఈ సందర్భంలో దర్యాప్తుపై వ్యాఖ్యానించడం సముచితం కాదు. బ్లాక్ బాక్స్ కనుగొనబడింది. ముందు దర్యాప్తులోని అంశాలు తేలనివ్వండి. ఆ తర్వాత మేము దాని ఆధారంగా మా డిమాండ్లను ముందుకు తెస్తాం" అని ఆయన అన్నారు.



# విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన తన పుట్టినరోజు సందర్భంగా కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ ఆర్ ఫాన్స్ హోమ్ లో విద్యార్థులు, అధికారులు, స్థానిక నేతలను ఉద్దేశించి ప్రసంగించారు.విద్య ద్వారానే మానవ వనరులు మెరుగుపడి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం అన్నారు.రాష్ట్రంలోని ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో మొదటి దశలో 11,600 కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు. విలువైన విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతాము అన్నారు. విక్టోరియా మెమోరియల్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు వెంటనే ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ట్రాన్స్కో శాఖలోని ఫండ్స్ నుంచి ఈ కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. నిధులు వెంటనే విడుదల చేస్తాం ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విక్టోరియా మెమోరియల్లో చదువుకుంటున్న అనాథ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని సవరించాలి

- బీసీలకు రాజ్యంగబద్ధమైన హక్కులు కల్పించాలి
- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
- కేంద్రంలో ఖాళీగా ఉన్న 15 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి
- చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి
- బీసీల అభివృద్ధికి ఆటంకంగా మారిన క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీసీలకు రాజ్యంగ బద్ధమైన హక్కులు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 15 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదివారం బీడీఎల్, ఓబీసీ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో బీడీఎల్, డీఆర్డీఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు వి. హనుమంత రావు, బి.సి కమిషన్ చైర్మన్ నిరంజన్ బి.సి నాయకులు పగిళ్ళ సతీశ్, పల్లగొర్ల మోదరాందేవ్, రవి యాదవ్, వృధ్వీ గౌడ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని కోరారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బీసీ వ్యతిరేక వైకరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్లలలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిపార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అన్నీ పార్టీలతో చర్చిస్తున్నాం. త్వరలోనే బి.సి లకు మంచి రోజులు వస్తాయున్నారు.56 ప్రధానమంత్రి నరేంద్రమోడీ బీసీ వర్గానికి చెందినవారు. బీసీలంతా నరేంద్ర మోడీ పై ఆశలు పెట్టుకున్నారు. జనాభా. లెక్కలలో కులాల వారి లెక్క తీయాలని ప్రధాని ప్రకటించడం ఒక చరిత్ర, ఇప్పుడు బి.సి.ల శకల ప్రారంభమైంది. నరేంద్ర చడీ హయాంలో బీసీ బిల్లు పెడతారు అని ఆశిస్తున్నాం. బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ పార్లమ్మెటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశాడు. ఈ 76 సంవత్సరాలు బీసీలకు దక్కువాల్సిన రాజకీయ పదవులు ఉద్యోగాలు దక్కకుండ పోయాయి, ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అణిచివేస్తునారని విమర్శించారు. జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో, కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతం పెంచాలని, చట్టసభలలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పట్టాలని అలాగే బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలలో రిజర్వేషన్ కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. రిజర్వేషన్లపై విధించిన గరిష్ట పరిమితి 50 శాతంనూ సుప్రీం కోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేనందున బిసి/ ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెందాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటీవల ఈడబ్ల్యూఎస్ రజర్వేషన్లు చెల్లుతాయని, 50% గరిష్ట పరిమితి కూడా సరికాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అలాగే 103వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ 50 కారం గరిష్ట పరిమితి తొలగించి ఈడబ్ల్యూఎస్ లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వం చట్టల చేసింది. దీనితో రిజర్వేషన్లపై ఉన్న గరిష్ట పరిమితి తొలగిపోయింది. రిజర్వేషన్లపై న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా యున్న అవరోధాలు తొలగిపోయాయి. కావున వెంటనే బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం కేంద్రంలో 27 శాతం నుంచి 50 శాతం పెంచాలని కోరారు పెంచడానికి కేంద్ర ప్రభుత్వానికి ఏలాంటి అడ్డలకులు లేవు. ఇటీవల చత్తీస్ గడీ ప్రభుత్వం రిజర్వేషన్లను 70 శాతంకు జార?ండ్ ప్రభుత్వం 71 శాతంకు రిజర్వేషన్లు పెందారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడ పెంచడానికి సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణా ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్లను 29 శాతం నుంచి 52 శాతలకు పంచాలని కోరారు. బీఓఎల్ మీదాని, ఈసీఈడబ్లూఎఫ్సీ తో సహ అన్నీ ప్రభువ రంగా సంస్థలతో లక్షలాది ఉద్యోగులు ఖాళీగా యున్నవి వీటిని రద్దీ దీయాలని కోరారు. కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలలో, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో 16 లక్షలు ఖాళీలు పండింగ్లో పడుతున్నారని కృష్ణయ్య ధ్వజమెత్తారు. ఒక రైల్వే శాఖలో 3 లక్షల 53 వేల ఉద్యోగాలు వివిధ బ్యాంకులలో ఒక లక్ష 30 వేల ఉద్యోగాలు రక్షణ రంగ సంస్థలలో నాలుగు లక్షల 30 వేల ఉద్యోగాలు, ఇలా వివిధ శాఖలలో మొత్తం 16 లక్షల ఉద్యేగాలు ఖాళీగా ఉన్నవి. వీటి భర్తీకి చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రిని కోరారు.కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వలు ఉద్యోగులు రటైర్ అయిన దశబ్దాల తరబడి భర్తీ చేయకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఒక ఎమ్మెల్యే, ఎంపీ, ఖాళీ ఏర్పడితే ఆరు నెలల లోపు ఎన్నికలు జరపాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. కాని ఉద్యోగాల ఖాళీల విషయం లో రాజ్యాంగంలో పేర్కొనకపోవడంతో పాలకుల ఇష్టాయ్యి కు లోనై ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడం తో ప్రభుత్వ పాలనా–అభివృద్ధి సంక్షేమ కార్యక్రమల అమలు స్తంభించి పోతుంది. శాఖల ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు చాలా కీలకమైనవి ఒక అసెంబ్లీ ఎమ్మెల్యే లేకపోయినా ప్రభుత్వం నడుస్తుంది. కానీ ఒక అధికారి డాక్టర్ ఇంజనీర్ లేకపోత ప్రభుత్వ కార్యకలాపాలు ఎలా నడుస్తాయని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బి.సి లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాస్త్రం'కు పెంచాలని కోరారు. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న కిమీ లేయర్ ను తొలగించాలని, బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుకరావాలని, ప్రపంచీకరణ, సరళీకృతి, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్దయెత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీమ్ కోర్టు– హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ.బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి లకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ మరియు ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని కోరాడు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కలలో బి.సి కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు.



# గ్రామ గ్రామాన బీసీ జెండా

- మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరణ
- 37 నియోజకవర్గాలు,135 గ్రామంలో జెడాల ఆవిష్కరణ
- బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు శ్రీకారం
- ప్రజల స్పందనతో ఉత్సాహంతో ముందుకు వెళ్తాం
- తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకుంటాం
- మన ఆలోచన సాధన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ ఉద్యమాన్ని జాగృతం చేసేందుకు గ్రామ గ్రామాన మన ఆలోచన సాధన సమితి (మాస్) బిసి ఉద్యమ జండాలను ఆవిష్కరిస్తున్నామని మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. మాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్న జెండా కార్యక్రమాలకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఇది శుభ పరిణామం అని అన్నారు.నిరంతరం ప్రజల్లో భావజాల వ్యాప్తితోనే బీసీ ఉద్యమం మరింత బలోపేతం అవతుందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకున్న బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఢిల్లీ నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని విస్తృతం చేస్తేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి బీసీలకు రావాల్సిన వాటా తప్పకుండా ఇస్తాయన్నారు. మన ఆలోచన సాధన సమితి (మాస్) గ్రామాల్లో పర్యటిస్తుంటే తమకు ప్రజల నుండి పూర్తి మద్దతు లభించింది అన్నారు.మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 37 నియోజకవర్గాలలోని, 135 గ్రామాలలో జెండా ఆవిష్కరణ వేడుకలు మాస్ వ్యవస్థాపకులు నర్సింగ్ రావు పిలుపుమేరకు ఒకేరోజు 135 గ్రామాలలో జెండాలు ఆవిష్కరించడం జరిగింది. బీసీ కులాల్లో చైతన్యం, సఖ్యత, కోసం గత నెల రోజులుగా గ్రామ బాట కార్యక్రమంని చేపడుతూ గ్రామాలలో ఉన్న బీసీలను (కులవృత్తుల చేసుకునే కులాలను) వారి మధ్య సఖ్యతను మరియు రాజకీయ చైతన్యాన్ని నింపుతూ గ్రామ బాట కార్యక్రమం కొనసాగిస్తూ ఈరోజు (జూన్ 15) ఒకే రోజు 135 గ్రామాలలో, వేడుకలగా మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలు, నియోజకవర్గ కేంద్రాలలో, జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క వేడుకలలో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు, గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం నేత, పూస నరసింహ బెస్త, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.




# కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు భేటీ

- హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోలుకు రూ.150 కోట్లు సాయం చేయండి
- ఆక్వా ఎగుమతులపై సుంకాల భారం తగ్గించేలా అమెరికాతో చర్చించండి
- మ్యాంగో పల్ప్కు జీఎస్టీ తగ్గించండి
- పామాయిల్పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయండి
- క్యాంప్ కార్యాలయంలో జరిగిన భేటీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కోరిన సీఎం చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలోని వివిధ వాణిజ్య పంటలు, ఆక్వా రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు–కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మధ్య జరిగిన భేటీలో కీలక చర్చ జరిగింది. ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు.. క్రూడ్ పామాయిల్పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల విధింపు, మ్యాంగో పల్ప్కు జీఎస్టీ తగ్గింపు వంటి అంశాలపై ఇరువురు మధ్య చర్చ జరిగింది.

ఆయా అంశాలపై రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఈ ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం చంద్రబాబు ఈ అంశాల్లో కేంద్ర సహకారాన్ని కోరారు.

**లిహెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు రూ.150 కోట్లు ఇవ్వండి:** ప్రస్తుత సీజన్లో హెచ్డీ బర్లీ, వైట్ బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు ధరలు తగ్గిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్రమంత్రి పీయూష్ గోయల్కు సీఎం చంద్రబాబు వివరించారు. పొగాకు కొనుగోళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలను ప్రారంభించిందని తెలిపారు. దీంట్లో భాగంగా రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు సీఎం వెల్లడించారు. ఈ మేరకు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 7 కొనుగోలు కేంద్రాలను ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసినట్టు వివరించారు.

కోనుగోళ్ల కోసం రూ.150 కోట్లను టొబాకో బోర్డు ద్వారా వ్యయం చేసేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఏపీలో 1.31 లక్షల హెక్టార్లల్లో పొగాకు సాగు చేశారని గతేడాది కంటే ఈసారి సాగు విస్తీర్ణం పెరిగిందని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లో పొగాకుకు డిమాండ్ తగ్గడంతో ధరల విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ను టొబాకో బోర్డు పరిధిలోకి తెచ్చేలా చట్టాన్ని సవరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

**లిక్రూడ్ పామాయిల్పై సుంకం తగ్గింపు గురించి పునర్‌లోచన చేయండ్:** క్రూడ్ పామాయిల్పై దిగుమతి సుంకాన్ని తగ్గించడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంతో పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని వివరించారు. క్రూడ్ పామాయిల్పై దిగుమతి సుంకం విషయంలో పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. సుంకం తగ్గింపుతో కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలను చేరుకోలేమన్న విషయాన్ని గమనించాలని చంద్రబాబు సూచించారు.

**లిఆక్వా రైతులను ఆదుకోండ్:** ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల వల్ల ఏపీలోని 8 లక్షల ఆక్వా రైతులు నష్టపోతున్నారని కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధించిన 27 శాతం సుంకాన్ని తగ్గించేలా ఆ దేశ అధికారులతో మాట్లాడాలని కోరారు. ఆక్వా రైతులపై ఈ టారిఫ్ భారం తగ్గించి సంక్షోభం నుంచి బయటపడేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. అమెరికా విధించిన సుంకాల వల్ల ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి దారులు సంక్షోభంలో పడ్డారని ముఖ్యమంత్రి వివరించారు.

**లిమ్యాంగో పల్ప్కు జీఎస్టీని తగ్గించండ్:** మ్యాంగో పల్ప్కు జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ను సీఎం చంద్రబాబు కోరారు. మామిడి తాండ్రపై 5 శాతం జీఎస్టీ విధిస్తున్నారని, అదే తరహాలో మ్యాంగో పల్ప్కు కూడా వర్తింపచేయాలని సూచించారు. జీఎస్టీ తగ్గిస్తే మామిడి రైతులకు, పల్ప్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్టు సీఎం చంద్రబాబు పీయూష్ గోయల్కు వివరించారు. సీఎం చంద్రబాబు చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోని పొగాకు, పామాయిల్, మామిడి రైతులకు మేలు కలిగేలా చర్యలు చేపడతామని అన్నారు. భేటీ అనంతరం కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు శాలువాతో సత్కరించి.. జ్ఞాపికను అందచేశారు.

# 21న ప్రధాని మోదీ విశాఖ పర్యటన

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో) ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదల్కెంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7.45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరతారు. ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు చేసి, ఒక యోగా ట్రైనర్ అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ, కేంద్ర ఆయుష్ విభాగాలతోపాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు. యోగాకు విస్తృత ఏర్పాట్లు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా సమిష్టికృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ కోరారు. బీచ్ రోడ్డులో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగ దినోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లపై నగరానికి చెందిన ప్రజాప్రతినిధులతో ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివరించారు.ఆయా నియోజకవర్గాల నుంచి బయలుదేరే బస్సులన్నీ ఉదయాన్నే సమయానికి బయలుదేరేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. నగరంలోని ప్రతి వార్డు సచివాలయానికి ఏప్రాంతం కేటాయించినదీ పేర్కొంటూ ఇప్పటికే సమాచారం అందించామని, ఆయా ప్రాంతం వారు 21న తెల్లవారుఝ్షమున ఆ ప్రాంతానికి చేరుకొనేలా స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేయాలని కోరారు. బస్సులు, ఏర్పాటు చేసిన ఇతర వాహనాల్లో వచ్చేవారు ఆయా ప్రాంతాలు చేరుకొనేందుకు బస్సులు ఎక్కడ దిగాలి, కార్యక్రమం పూర్తయ్యాక బస్సుల్లో తిరిగి వెళ్లేందుకు ఎక్కడికి చేరుకోవాలనే అంశాలపై ఆయా సచివాలయం వారీగా స్పష్టంగా సమాచారం ఇస్తున్నామని చెప్పారు. ప్రజలను తరలించేందుకు జిల్లాలో 2 వేల బస్సులు ఏర్పాటుజిల్లాలో ప్రజలను తరలించేందుకు 2085 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ వెల్లడిరచారు. ఇందులో ఆర్టీసీ బస్సులు 1300 వినియోగిస్తున్నట్టు పేర్కొన్నారు. 800 బస్సులను పట్టణ ప్రాంతాల్లో ప్రజల తరలింపుకోసం, గ్రామీణ ప్రాంతం నుంచి తరలింపుకోసం 500 బస్సులు వినియోగిస్తామన్నారు. మరో 885 ప్రైవేటు బస్సులను కూడా వినియోగించనున్నట్టు చెప్పారు. వీటికి అదనంగా ఆటోలు, టాటా ఏస్, మేజిక్ వంటి వాహనాల్లో కూడా తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ బస్సులన్నీ 20వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకే ఆయా నియోజకవర్గాలకు చేరుకొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ బస్సుల్లో వచ్చే వారంతా తెల్లవారుర%ఖు%ముున 5 గంటలకు తమకు కేటాయించిన ప్రదేశాలకు చేరుకొని మార్కింగ్లో నిలబడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.యోగలో పాల్గొనే వారికి టీషర్టులు, మ్యాట్లు పంపిణీ యోగ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ ఉచితంగా టీషర్టులు, మ్యాట్లు అందజేయనున్నట్టు కలెక్టర్ చెప్పారు. విశాలాక్షి నగర్ వరకు వున్న బీచ్ రోడ్డులో నగరంలోని వివిధ ప్రాంతాల ప్రజానీకం పాల్గొనేలా కేటాయించామని, పెందుర్తి, అనకాపల్లి తదితర ప్రాంతాల వారికి లా కాలేజ్ రోడ్డులో, విజయనగరం జిల్లా నుంచి వచ్చే వారికి మధురవాడ ఐటి సెజ్ ప్రాంతంలో, శ్రీకాకుళం నుంచి వచ్చే వారికి తిమ్మాపురం నుంచి భీమిలి వరకు ప్రాంతాన్ని మార్కింగ్ చేశామన్నారు. ఒక్కో కంపార్ట్మెంటులో 600 మంది పాల్గొనే అవకాశం వుంటుందని చెప్పారు.



42 శాతం రిజర్వేషన్ కోసం

# మరోసారి ఆమరణ నిరహార దీక్ష చేస్తా

- రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలను వంచించినట్లే
- కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకోవాలి
- ముఖ్యమంత్రికి బిసిపై సవతి తల్లి ప్రేమ తగదు
- ప్రాణాలు అర్పించైన రిజర్వేషన్ సాధిస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణబ్యూరో,ప్రతినిధి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీల మేరకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని రిజర్వేషన్లు పెంచిన పిదపనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు, బీసీ మేలు కొలుపు యాత్ర సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మేమెంతో మాకు అంత వాటా సాధన కోసం పోరాటం చేస్తున్నామని, గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తీర్మానం చేసి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని అధికారంలోకి వచ్చాక ఆ ప్రక్రియ ప్రారంభించకపోతే మేము బీసీ ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడలు వంచి కుల గణన చేయించుకున్నామని, అంతేగాక 42 శాతం రిజర్వేషన్ కోసం విద్యా ఉద్యోగ రంగాల్లో స్థానిక సంస్థల్లో పెంపు కోసం చట్టసభల్లో తీర్మానానికి పోరాడేమని అసెంబ్లీ తీర్మానం అయి ఉన్న బిల్లులను అమలు చేయాల్సిన ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల పెంపు అమలు కోసం కాలయాపన చేస్తున్న ప్రభుత్వం సుప్రీంకోర్టు కేసును సీలింగును సాకుగా చూపెడుతుందని వాస్తవానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచడానికి తగ్గించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకి స్వేచ్ఛ ఉన్నప్పటికీ బీసీలపై కాంగ్రెస్ పార్టీ సవితి తల్లి ప్రేమ చూపెడుతుందని అన్నారు, వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పోరాటం చేయాలని జూలై చివరి మాసంలో పార్లమెంట్ ప్రారంభమవుతుందని ఆ సందర్భంలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి తొమ్మిదొ షెడ్యూల్ లో చేర్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు, రాష్ట్రంలోని బీసీ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి తాము గత రెండు నెలల కింద మూడు మాసాలు ఢిల్లీలో ఉండి 22 రోజుల దీక్ష చేసి 12 జాతీయ పార్టీలను ఒప్పించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని దానికి కొనసాగింపుగా మళ్లీ పోరాటానికి సిద్ధంగా ఉండి పోరాటం చేద్దామని కాంగ్రెస్ పార్టీ దానికి సహకరించాలని రేవంత్ రెడ్డి నాయకత్వం వహించాలని తద్వారా బీసీలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రాణాలకు తెగించి పోరాటం చేసి అయిన రిజర్వేషన్లు అమలు చేయిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ నాన్చుడువేత ధోరణిలో ఉన్నప్పుడు తాము 10 రోజుల ఆమరణ నిరాహారదీక్ష చేసి కుల గణన చేయించామని అదే రకంగా మరొకసారి ఆమరణ నిరహార దీక్ష చేయడానికి వెనుకకు వెనకాడమని, ప్రాణాలకు తెగించైనా ఇర్వేషన్ పెంపు సాధిస్తామని జక్కని సంజయ్ తెలిపారు.

ప్రపంచ దృష్టిని ఆకర్షించిన

# మన్యం మహిళ

- పసుపు సంపదతో పేరు ప్రఖ్యాతులు
- 20 ఏళ్ల కష్టానికి దక్కిన ఫలితం!




పార్వతీపురం మన్యం : జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఓ మహిళ పసుపు సంపదతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఇరవై ఏళ్ల క్రితం ఆమె ప్రారంభించిన చిన్న కుటీర పరిశ్రమ నేడు అంతర్జాతీయ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. నాడు చిన్నగా ఆమె మొదటు పెట్టిన పసుపు ఉత్పత్తులే ఇప్పుడు ఆమెను ఉత్తమ పారిశ్రామిక వేత్తగా నిలబెట్టాయి. ఇంతకు ఆమె ఎవరూ..ఆమె విజయం వెనుక ఉన్న కృషి ఏంటో తెలుసుకుందాం పదండి..

పార్వతీపురం మన్యం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం సాలూరులో అన్నాడి సునీత అనే మహిళ ఇరవై సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఒక చిన్న కుటీర పరిశ్రమ నేడు అంతర్జాతీయ మార్కెట్ వరకు విస్తరించింది. ఎలాంటి వ్యాపార అనుభవం లేకపోయినా జీవనోపాధి కోసం ప్రారంభించిన పసుపు ఉత్పత్తుల వ్యాపారం నేడు ఆమెను ఉత్తమ పారిశ్రామిక వేత్తగా నిలబెట్టింది. ప్రారంభించిన తొలినాళ్లలో స్థానిక గిరిజనుల సహకారంతో మన్యం ఏజెన్సీలో పసుపును సేకరించి ఆ పసుపును శుద్ధి చేసి, ప్యాకింగ్ చేసి విక్రయించడం ప్రారంభించింది. ఆ వ్యాపారంతో స్థానిక గ్రామీణ గిరిజన మహిళలకు ఉపాధి కల్పిస్తూ, స్థానికంగా పసుపు సాగును ప్రోత్సహిస్తూ అంచెలంచెలుగా పరిశ్రమను విస్తరించారు. నేడు ఆమె స్థాపించిన పరిశ్రమ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలతో పాటు అరబ్ దేశాలకు, యూరప్ మార్కెట్లకు కూడా ఎగుమతులు చేస్తోంది.ఇరవై ఏళ్ల క్రితం కుటీర పరిశ్రమగా ప్రారంభమైన ఈ పసుపు వ్యాపారం నేడు కోట్ల రూపాయల టర్నోవర్ కు చేరుకుంది. ఒక మహిళ ఒక వ్యాపారం స్థాపించి అభివృద్ధి చేయాలంటే ఎన్నో అడ్డంకులు వచ్చే ఈ రోజుల్లో అలాంటి వాటిని అన్నింటినీ అధిగమించి తాను నమ్ముకున్న నాణ్యత, నిజాయితీ సునీత పరిశ్రమను పసుపు ఉత్పత్తుల తయారీలో రారాజుగా నిలిపింది. ఆమె పడిన కష్టం చేసిన శ్రమ ఈ రోజు సునీతను ఉత్తమ మహిళ వ్యాపారవేత్తగా నిలబెట్టింది. ఆమె విజయాన్ని గుర్తించిన పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ సునీతకు ఉత్తమ పారిశ్రామిక వేత్త అవార్డును అందించి ప్రశంసించారు. సునీత మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సునీత అందుకున్న ఈ గౌరవం మన్యం ప్రాంతానికే గర్వకారణంగా నిలిపిందని పలువురు వ్యాపారులు కొనియాడుతున్నారు. గ్రామీణ మహిళలు కూడా చిన్నపాటి వ్యాపారం ప్రారంభించి పెద్ద స్థాయి వ్యాపార రంగంలో చోటు సంపాదించగలరని నిరూపించిన సునీత ప్రస్తుతం నూతనంగా వ్యాపారాలు ప్రారంభించే యువతకు ఆదర్శంగా నిలిచారు.ప్రస్తుతం ఆమె పరిశ్రమలో వంద మంది వరకు మహిళలు పనిచేస్తున్నారు. ఈమె వద్ద తయారయ్యే ఆర్గానిక్ పసుపు, పసుపు పొడి, కాస్మొటిక్స్కు విశేష డిమాండ్ ఏర్పడింది. ఆమె విజయం పలువురికి ఆదర్శంగా నిలిచింది. సునీత పరిశ్రమ ఇప్పుడు కేవలం ఒక వ్యాపారంగా మాత్రమే కాక స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఒక శక్తిగా మారింది. ఆమె స్థాపించిన ఈ పరిశ్రమ గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో దోహదపడుతుందని కొనియాడారు ఎస్టీ కమీషన్ చైర్మన్ డివిజి శంకరరావు, స్వర్ణ దంపతులు.



సూర్య
విజయవాడ
సోమవారం
16 జూన్ 2025



suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# "రాజా సాబ్"కి ఆకర్షణగా భారీ హారర్ సెట్



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమా డిసెంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "రాజా సాబ్" సినిమాకు వేసిన భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణ కాబోతోంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను రూపొందించారు. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. "రాజా సాబ్" హవేలీ సెట్ గురించి ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ స్పందిస్తూ - హవేలీలోని ప్రతి అడుగు ఒక ఎమోషన్ ను వ్యక్తీకరిస్తుంది. చూసేందుకు మాత్రమే హాంటెడ్ హౌస్ లా ఉండటం కాదు. హాంటెడ్ హౌస్ లో మనమంతా ఉన్న ఫీల్ కలిగిస్తుంది. ఈ హవేలీ చూస్తుంటే మీకు కథలోకి వెళ్లిన అనుభూతి కలుగు తుంది. అన్నారు. జూన్ 16 సోమవారం "రాజా సాబ్" టీజర్ లాంఛ్ తో పాటు నేషనల్, స్టేట్ మీడియాకు ఈ హవేలీని ప్రత్యక్షంగా చూపించబోతున్నారు. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్" ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాం ప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో నటిస్తుండటంతో "రాజా సాబ్" సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.

# 2020కి సెకండ్ బెస్ట్ ఫిలింగా "కలర్ ఫొటో"కి గద్దర్ అవార్డ్

తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ లో సాయి రాజేశ్ కథను అందించి నిర్మించిన "కలర్ ఫొటో" సినిమాకు 2020 ఏడాదికి గానూ ద్వితీయ ఉత్తమ చిత్రంగా పురస్కారం దక్కింది. శనివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన గద్దర్ అవార్డ్స్ ప్రదానోత్సవ వేడుకల్లో ఈ పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కథా రచయిత, నిర్మాత సాయి రాజేశ్, దర్శకుడు సందీప్ రాజ్, హీరో సుహాస్, హీరోయిన్ చాందినీ చౌదరి అందుకున్నారు. ఈ హ్యాపీ




మూవ్ మెంట్ "కలర్ ఫొటో" మూవీ టీమ్ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఈ సినిమా బెస్ట్ రీజనల్ ఫిల్మ్ గా నేషనల్ అవార్డ్, ఫిలింఫేర్, సైమా అవార్డ్స్ గెల్చుకుంది. ఇప్పుడు తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్ అందుకోవడం అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. సుహాస్, చాందినీ చౌదరి జంటగా దర్శకుడు సందీప్ రాజ్ "కలర్ ఫొటో" చిత్రాన్ని రూపొందించారు. అమృతా ప్రొడక్షన్స్, లౌక్యా ఎంటర్టైన్మెంట్ పతాకాలపై సాయి రాజేష్, బెన్ని ముప్పానేని నిర్మించారు. 2020 అక్టోబర్ 23న ఆహా ఓటీటీలో రిలీజైన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించింది. "కలర్ ఫొటో" సినిమా ప్రేక్షకుల రివార్డ్స్ తో పాటు ప్రతిష్టాత్మక అవార్డ్స్ సొంతం చేసుకోవడం విశేషం.

# రాజబాబు స్మృతికి పురస్కారాలతో నివాళి

బొడ్డు రాజబాబు రంగస్థలం , టీవీ , సినిమా రంగంలో సుప్రసిద్ధ కళాకారుడు . ఆయన తో ఒకసారి పరిచయం ఏర్పడితే అది జీవితాంతం మర్చిపోలేం , ఆయన స్మృతికి నివాళిగా మిత్ర బృందం పురస్కారాల కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చెప్పారు .బొడ్డు రాజబాబు 68వ జయంతి , స్మారక పురస్కారాల కార్యక్రమం ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్లో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన గోపాల కృష్ణ మాట్లాడుతూ ... రాజబాబు పేరుతో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని సత్కరించి పురస్కారాలు అందజేయడం ఎంతో సముచితంగా ఉందని, రాజబాబు మా అందరికీ ఎంతో స్నేహపాత్రుడని అన్నారు. ఈ కార్యక్రంలో పురస్కారాలు అందుకున్న డి .ఎస్. ఎన్.మూర్తి మా గురువు, భగీరథ ఆత్మీయ మిత్రుడు. ఉగాది రోజు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, భగీరథకి కళారత్న అవార్డు బహూకరించారు. మేమిద్దరం ఎన్ .టి .ఆర్ . సెంటినరీ కమిటీలో సభ్యులం అని చెప్పారు. భగీరథ శ్రీకృష్ణదేవరాయల ప్రేమ కథను 'నాగలాదేవి' పేరుతో ఒక అద్భుతమైన పుస్తకం వ్రాశార. ఆ పుస్తకాన్ని ఆందరూ చదివితీరాలి అని గోపాలకృష్ణ చెప్పారు. సీనియర్ నిర్మాత కె .ఎస్ . రామారావు మాట్లాడుతూ .. ప్రభుత్వాలే ప్రతి




సంవత్సరం అవార్డులను ప్రదానం చేయలేకపోతున్నాయి. అలాంటిది రాజబాబు పేరుతో ప్రతి సంవత్స రం అవార్డులను అందిస్తున్నందుకు మిత్ర బృందాన్ని అభినందిస్తున్నా. వచ్చే సంవత్సరం నుంచి ఈ కార్యక్రమంలో మరింత మంది సినిమావారు పాల్గొనేలా చూడాలని కోరారు దర్శకుడు వీరశంకర్‌మాట్లాడుతూ .. రాజబాబు చనిపోయినా ఇంకా ఆయన మిత్ర బృందం మనస్సులో పదిలంగా వున్నదని, రాజబాబు జన్మదినం అయినా జూన్ 13న పురస్కారాలు ప్రదానం చేసి ఒక వేడుకలా జరపడం, అదులో నన్ను భాగస్వామిని చేయడం సంతోషంగా ఉందని చెప్పారు.

# 'అఖండ 2 తాండవం' ఆర్‌ఎఫ్‌సీలో షూటింగ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ఇటివలే జార్జియాలోని గ్రాండ్ లోకేషన్స్‌లో కీలకమైన యాక్షన్ సీన్స్ ని షూట్ చేశారు. నేటి నుంచి ఆర్‌ఎఫ్‌సీలో 'అఖండ 2' కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్ లో బాలకృష్ణతో పాటు యూనిట్ అంతా పాల్గొంటున్నారు. సినిమాలోని చాలా కీలకమైన సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. బాలకృష్ణ పుట్టినరోజుకు సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్ కు నేషనల్ వైడ్‌గా సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టీజర్ అదరగొట్టింది. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుంది. డైనమిక్ ఆది పినిశెట్టి ఇంటెన్స్ పాత్రని పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సి. రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు. ఎడిటర్ తమ్మిరాజు. ఎ.ఎస్. ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.






# ఆ శివుడి అనుగ్రహం ఈ 'కన్నప్ప' పై ఉండాలని కోరుకుంటున్నాను-మోహన్‌లాల్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' మూవీని అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మించారు. ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, పాటలు, పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఇక కొచ్చిలో ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇక ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో.. మోహన్‌లాల్ మాట్లాడుతూ .. 'ప్రస్తుతం అంతా ప్యాన్ ఇండియన్ ట్రెండ్ నడుస్తోంది. భాషా హద్దుల్లేకుండా సినిమాల్ని తీస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి చిత్రంలో నేను కూడా భాగమైనందుకు ఆనందంగా ఉంది. అన్ని భాషల నటీనటులు, ఆర్టిస్టులు, టెక్నీషియన్లు కలిసి ఈ మూవీని చేశారు. ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన మెహన్ బాబు గారికి, విష్ణుకి థాంక్స్. శివుడుకి కన్నప్ప గొప్ప భక్తుడు. అలాంటి గొప్ప భక్తుడి కథను ఎంతో గొప్పగా నిర్మించారు. న్యూజిలాండ్‌లో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. మోహన్ బాబు గారి ఫ్యామిలీ అంటే నా ఫ్యామిలీ. ఆ శివుడి అనుగ్రహం ఈ 'కన్నప్ప' చిత్రంపై ఉండాలని కోరుకుంటున్నాను. జూన్ 27న ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. ఈ మూవీ పెద్ద విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని అన్నారు. డా. మోహన్ బాబు మాట్లాడుతూ .. "మోహన్‌లాల్ నాకు సోదరుడి వంటి వారు. ఇక్కడ మోహన్‌లాల్‌తో ప్రియదర్శిని తీసిన 'చిత్రం' మూవీని తెలుగులో నేను 'అల్లుడు గారు' అని రీమేక్ చేశాను. అలా జీరో నుంచి మళ్లీ స్టార్ హీరోగా నిలిచాను. అలా మా బంధం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు లాల్ ఏమాత్రం మారలేదు. శారీరకంగా, మానసికంగా అలానే ఉన్నారు. స్వచ్ఛమైన ఆలోచనలు, హృదయం ఉన్నవారే ఇలా ఉండగలుగుతారు. మోహన్‌లాల్ గొప్ప నటులు. ఆయన ఎంత స్థాయిలో ఉన్నా కూడా వెంట ఒక మేకప్ మెన్ మాత్రమే వస్తారు. మా అందరి కంటే సెట్‌లోకి ముందు వస్తుండేవారు. ఈ మూవీ కోసం ఇంత వరకు మోహన్‌లాల్ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఆయన చూపించిన ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. లాల్ తో నటించే అవకాశం విష్ణుకి వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నా ఇన్నేళ్ల కెరీర్‌లో ఆయనతో కలిసి ఎప్పుడూ నటించలేకపోయాను. ఇప్పుడైనా నాకు ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నాను. జూన్ 27న మా కన్నప్ప చిత్రం రాబోతోంది. అందరూ చూసి మా చిత్రయూనిట్‌ను ఆశీర్వదించండి. 'తుడరుమ్' కంటే ఎక్కువ కలెక్షన్స్ ఇవ్వాలని మోహన్‌లాల్ అభిమానుల్ని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# 'ఆంధ్రా కింగ్ తాలూకా' హైదరాబాద్‌లో టాకీ పార్ట్ షూటింగ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన సూపర్ స్టార్ సూర్యకుమార్ అనే పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోని అల్యూమినియం ఫాక్టరీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్ లో రామ్, ఉపేంద్ర పాల్గొంటున్నారు. కీలక టాకీ పార్ట్ షూట్ చేస్తున్నారు. రామ్, ఉపేంద్ర కాంబినేషన్ లో వచ్చే ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్ గా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో రామ్ ఇప్పటివరకు చేయని ఒక యూనిక్ క్యారెక్టర్ ని చేస్తున్నారు. ఇటివలే రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. దర్శకుడు మహేష్ బాబు పి ఈ సినిమా కోసం యూనిక్ కథని రాశారు. ఈ సినిమా ఆడియన్స్ కి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.

# '8 వసంతాలు' విజువల్లీ పొయెటిక్, హార్ట్ టచ్చింగ్ ట్రైలర్



పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్ కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని , వై. రవిశంకర్ నిర్మించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. గ్లింప్స్, టీజర్లు, పాటలు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమా థియేట్రికల్ ట్రైలర్ ని రిలీజ్ చేశారు. 'ఆడవాళ్లు నిప్పు పట్ట కూడదు. అంత్యక్రియలకి కర్మ కాండలకు వాళ్లు పనికిరారు" అంటూ ఓ క్యారెక్టర్ చెప్పిన మాటలకు "పేగు పంచి ప్రాణం పొయ్యగలిగిన వాళ్ళం.. చితిముట్టించి మోక్షం ఇప్పించలేమా"అంటూ అనంతిక బదులు చెప్పిన సన్నివేశంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. ఇది కేవలం ఒక మహిళ ప్రయాణం కాదు, సమాజంలో చెరపాల్సిన మూఢనమ్మకాలకు ఎదురు నిలిచే కథని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. తండ్రి చేతే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతూ, ఆనందం, ప్రేమ, విషాదం లాంటి అనుభూతులతో అనంతిక ప్రయాణం సాగుతుంది. ప్రతి వసంతం ఒక కీలక మలుపు. ఆమె ఒక కుమార్తెగా మొదలై, కొన్ని విధానాలను ఎదిరించే ధైర్యవంతురాలిగా మారడాన్ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. అనంతికా సనీల్‌కుమార్ తన పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయారు. ఆమె క్యారెక్టర్ లో ఎమోషన్స్ ని చాలా చక్కగా ప్రజెంట్ చేశారు. ఒక మటన్ షాప్‌లో జరిగే యాక్షన్ సీన్ ఆమె ధైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది. హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల ముఖ్య పాత్రలలో ఆకట్టుకున్నారు. వీరి పాత్రలు కూడా కథకు అర్థవంతమైన బలాన్నిస్తాయి. లోతైన కథలు చెప్పడంలో పాపులరైన దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కథనాన్ని కవిత్వం లాగా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ ప్రతి భావోద్వేగాన్ని అద్భుతంగా క్యాప్చర్ చేస్తుంది. హెషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం మనసుని తాకేలా వుంది.

# "తమ్ముడు" నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'భూ అంటే భూతం..' రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ నెల 17న సాయంత్రం 5గంటలకు ఈ పాటను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తన మేనకోడలిని ఆడిస్తూ కథానాయకుడు పాడే సందర్భంలో 'భూ అంటే భూతం..' పాటను చిత్రీకరించారు. ఈ పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి ఆకట్టుకునేలా పాడారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**